VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : గురువారం; ఏప్రిల్ 16, 1953 ★ సంచిక 31

రిజిస్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

మధ్య భారత్‌లో కరువు పరిస్థితులు

ఇండోర్, ఏప్రిల్ 15

మధ్యభారత్‌లో 4 జిల్లాలలోని 2,347 గ్రామాలలో నేడు కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. గుణా, ధార్, నిమాడ్, రాట్లం (ఆదివాసి ప్రాంతం) జిల్లాలలో దుస్థితి పరిస్థితులు నెలకొన్నాయి.

కరువు ప్రాంతాలలో రెండుమూడులపాటు పర్యటించి వచ్చిన కేంద్ర వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ఆ ప్రాంతాలలో ప్రజల పరిస్థితి దుర్భరంగా వున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణా చర్యలు తీసుకున్నదని తెలిపారు.

ఆర్థిక కమిటీల్లో స్టేట్స్ కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

పార్లమెంటు ఎగువ సభా సభ్యులనుకూడా ఎస్టిమేట్స్, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీల్లోనూ సభ్యులుగా తీసుకోవాలనే స్టేట్స్ కౌన్సిల్ ప్రతిపాదనను పరిశీలించడానికి ప్రజాసభ నిబంధనల కమిటీ ఈ వారంలో సమావేశం కావలసివున్నది. ఆర్థిక విషయాలకు సంబంధించిన కమిటీలలో రెండు ఎగువ సభ్యులకు ప్రాధాన్యాన్ని యివ్వవలసిందని స్టేట్స్ కౌన్సిల్ సభ్యులు లేదు అనవసరమని తెలుపుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఇండియాలో విదేశకంపెనీలకు ఇతోధిక సౌకర్యాలు

ఫైనాన్స్ బిల్లులో ఆర్థిక మంత్రి ప్రతిపాదన

సూపర్‌టాక్స్ ముదరాను పెంచటానికి సవరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

విదేశకంపెనీలు ఇండియాలో నిర్వహించే సబ్సిడియరీ కంపెనీలనుంచి తీసుకుపోయే వాటా లాభాలపై (డివిడెండ్లు) సూపర్‌టాక్స్ ముదరాను రూపాయికి అణాలనుంచి అణ్ణరకు పెంచదలచినట్లు ఆర్థికమంత్రి చింతామణి దేశ్‌ముఖ్ నేడు ప్రజాప్రతినిధుల సభలో వెల్లడించారు.

విదేశ కంపెనీలు ఇండియాలో సబ్సిడియరీ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఇతోధిక ప్రోత్సాహం ఇవ్వడానికిగాను, ఫైనాన్స్ బిల్లులో ఈవరకే ఒక ప్రతిపాదన చేయబడింది. దాని ప్రకారం విదేశ కంపెనీ ఇండియాలో సంపాదించే ఆదాయంపై (ఇండియాలో సబ్సిడియరీ కంపెనీద్వారా వచ్చేవాటా లాభం ఇందులో చేరను) సూపర్‌టాక్సు ముదరా రూపాయిలో అణా నుంచి 6 పైసలకు తగ్గించబడింది.

ఫైనాన్స్ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ శ్రీ దేశ్‌ముఖ్ విదేశకంపెనీలు ఇండియాలో సబ్సిడియరీ కంపెనీలు స్థాపించటానికి మన దేశంలో ప్రస్తుత పన్నుల విధానం ప్రోత్సాహమివ్వటం లేదన్నారు. ఈ మార్పులతో కూడా, విదేశ కంపెనీ తన బ్రాంచీద్వారా వ్యాపారం సాగించేటపుడు, భారతీయ సబ్సిడియరీ కంపెనీద్వారా వ్యాపారం చేసేటపుడు చెల్లించే పన్నులలో తారతమ్యం సగానికి మాత్రమే తగ్గుతుందన్నారు. ఈ తారతమ్యాన్ని తొలగించటం మరొకదశలో సంభవంకావచ్చునని చెప్పారు.

ఫైనాన్స్‌బిల్లు ప్రస్తుత పరిస్థితిలో పెద్ద మార్పును తీసుకురావడం లేదని చెబుతూ ఆర్థికమంత్రి యిలా అన్నారు:

"ఆదాయపుపన్ను రేట్లనిమయంలో ప్రభుత్వం ఎలాంటిమార్పు చేయడంలేదు. వ్యక్తిగత ఆదాయం విషయంలో పన్ను మినహాయింపు పరిమితి 3600 రూపాయలనుంచి 4200 కు, హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో 7200 రూపాయలనుంచి 8400 రూపాయలవరకు పెంచబడింది.

ఆదాయపు పన్నుచట్టంలో చేసిన మార్పుల ప్రకారం, ఇంటి స్వంతదారు వేరొకచోట ఉద్యోగరీత్యా అద్దెకు గృహములో నివసించు తున్నట్లయితే, అతని స్వంతఇంటిపై పన్ను విధించబడదు. రచయితలు, కళాకారులు కొన్ని సంవత్సరాలు కష్టపడి తయారు చేసే రచనలపైనా, కిళ్ళాభండాలపైనా వచ్చే రాయల్టీలపై కూడా పన్ను విధించబడదు. వీరు ఆ రాయల్టీ ఆదాయం తాము ఎన్ని సంవత్సరాలు తమ రచనలకోసం కృషిచేసారో, అన్ని సంవత్సరాలకు కలిపి వచ్చినట్లుగా లెక్కవేయమని కోరవచ్చు.

మరొక సవరణ దాన ధర్మాల సంస్థలకు యిచ్చే విరాళాలను పన్ను నుంచి మినహాయించే విషయానికి సంబంధించినది. పన్ను మినహాయింపు పరిమితి తగ్గించబడినా, విరాళాలు ఇవ్వడానికి వీలయ్యే సంస్థల పరిధి విస్తృతం చేయబడింది. చట్టంలోని నిబంధనలు అంతగుణ్యంగా వుండక్కే ఏ సంస్థనా ఇప్పుడు విరాళాలు ఇవ్వవచ్చును.

మరొక సవరణ చిల్లర వ్యాపారం వల్ల వచ్చే పన్నులను ఆంధ్రల్లో వసూలు చేసే లాభాలపై సరిపెట్టాలనేది. ప్లాస్టిక్ ఎక్స్‌ఛేంజి బ్రోకర్లకు ఈ విషయంలో కలిగే ఇబ్బందులను తొలగించడానికి సవరణ తీసుకురావలసి వుంటుంది."

బిల్లుపై చర్చ

బిల్లుపై చర్చలో డాక్టర్ లంక సుందరం మాట్లాడుతూ విశాఖ పోర్టు కేంద్రంలో జరిగిన కార్మికుల రిక్రూటింగ్ మెంటు విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుత విధానాన్నే ప్రభుత్వం కొనసాగించిన పక్షంలో విశాఖ నౌకా నిర్మాణం కాలదన్నారు. ఒక నైపుణ్య కార్మికులను పనులనుండి తొలగించుతూ మరోనైపుణ్య తెలుబుపు ఖర్చులను పెంచుతున్నారని విమర్శించారు. ఈసమస్య ఆర్బిట్రేషన్ ముందు పెట్టాలని డాక్టర్ సుందరంగారు సూచించారు.

పండిట్ కాశీనాథ్ దాస్ భార్గవా (కాంగ్రెసు - పంజాబ్) ఇండియాలో పశు సంతతిని అభివృద్ధి పరచడానికి 20 కోట్ల రూపాయిలను ప్రభుత్వం కేటాయించాలనీ, పెద్దఎత్తున డైలీ సంస్థగ్రణలను ప్రవేశపెట్టాలనీ కోరారు.

శ్రీమతి తారకేశ్వరి సిన్హా (కాంగ్రెసు - బీహార్) పుస్తకాలపై పన్నులను విధించరాదన్నారు.

డాక్టర్ మేఘనాథ్ సహా (బెంగాల్) ప్రసంగిస్తూ పెట్టుబడులకు కావలసిన ధన సేకరణకు సోవియట్ రష్యాలో అనుసరించబడిన పద్ధతులను అమలుపరచడం అవసరమని సూచించారు. భారత సంస్థానాధిపతులవద్ద మూలుగుతున్న నగలూ, రత్నాలు కూడా పెట్టుబడులకోసం తీసుకోవాలన్నారు.

శ్రీ లింగరాజ్ మిశ్ర (కాంగ్రెసు-ఒరిస్సా) ఒరిస్సాలో ఒక ఇనుము, ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పాలని కోరారు.

వి. జి. దేశ్‌పాండే (హిందూమహాసభ) దేశంలో గోహత్యను నిషేధించాలన్నారు.

యమ్. యమ్. దాస్ (కాంగ్రెసు - బెంగాల్) జనము ఉత్పత్తిదాయల ప్రయోజన దృష్ట్యా ముడి జనమును ఎగుమతిపై గల నిషేధాన్ని తొలగించాలని కోరారు.

మరికొంతమంది సభ్యులు మాట్లాడిన తరువాత వేటికి సభ వాయిదా పడింది.

ఇండియాలో విదేశ క్రైస్తవ సంస్థల కార్యకలాపాలు

స్టేట్స్ కౌన్సిల్ సభ్యుల ప్రశ్న పరంపర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ఇండియాలో ప్రతిఒక్కరికీ తమ మతాన్ని ప్రచారం చేసుకోడానికి స్వేచ్ఛ ఉందికాని బయటనుండి వచ్చి అపని చేయడాన్ని ప్రభుత్వం ఆమోదించదని ఈవేళ స్టేట్స్ కౌన్సిల్లో దేశవ్యవహారాల మంత్రి డాక్టర్ కట్జూ స్పష్టంచేశారు.

విదేశ క్రైస్తవ మిషనరీ సంస్థల కార్యకలాపాలపై సభ్యుల ప్రశ్నలకు డాక్టర్ కట్జూ సమాధానం చెపుతూ వారు మత బోధకే యిక్కడకువచ్చిన పక్షంలో వారు దానిని ఎంత త్వరలో నిలుపుదల చేస్తే అంతమంచిదని తెలియజేశారు.

అంతకుముందు శ్రీ యమ్. వల్లినా ప్రశ్నకు జవాబుగా దేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దాతర్ ఈ క్రింది విషయాలు చెప్పారు:

1951 ఏప్రిల్ నుండి ఇండియాకు 5 విదేశ క్రైస్తవ మిషనరీ సంస్థలు వచ్చాయి. ఇందులో ఒకటి బ్రిటన్‌కూ నాలుగు అమెరికాకు చెందినవి. ఇండియాలో పనిచేయడానికి అవి అనుమతిని కోరాయి. ఒకదాని విషయమై అనుమతి యివ్వబడింది. తతిమ్మానాలిగింటి విషయమై ఇంకా పరిశీలనలో ఉంది. విదేశీ మిషనరీ సంస్థలు ఇండియాలో పనిచేయడానికి సామాన్యంగా ఇండియాలోని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్, కేథలిక్ బిషప్‌ల సంస్థల సిఫార్సు ఉంటే అనుమతి యివ్వబడుతుంది. ప్రస్తుతం ఇండియాలో 65 కేథలిక్ హాస్పిటల్సూ 50 ప్రొటెస్టెంట్ హాస్పిటల్సు పని చేస్తున్నాయి.

ఇంకా ఈప్రశ్నలకు సమాధానం చెపుతూ శ్రీ దాతర్ ఈ సంస్థలు ఇండియాలో విద్యా, వైద్య, తదితర గ్రామీణ, సాంఘికాభివృద్ధి కార్యక్రమాలను సాగించుతాయనీ, రాజకీయాలలో హాస్తాన్ని చాచవనీ, ఇండియా ప్రయోజనాలకు భంగం కలుగని విధముగా వారు పనిచేయవలసి వుంటుందనీ చెప్పారు.

(మిగతా 2వ పేజీలో)

విజయవాడకు సుందరయ్యగారిరాక

విజయవాడ, ఏప్రిల్ 15

పెదవడ్లపూడిలో జరుగనున్న ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభలో పాల్గొనేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ఢిల్లీనుండి మొన్న యిక్కడకు వచ్చారు. ఇక్కడనుండి ఆయన ఆరోజునే నందిగామ తాలూకాలో మృతవీరుల స్మారక సభలో పాల్గొనేందుకు వెళ్ళి నిన్న తిరిగి వచ్చారు.

ఈవేళ మధ్యాహ్నం ఇక్కడనుండి పెదవడ్లపూడికి బయలుదేరి వెళ్ళారు.

పంజాబు రైతునాయకుల ఆగమనం

తూర్పు పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు శ్రీ జగ్‌జిత్ సింగ్ లాఖోవాల్‌పురి, విప్లవ సీరపు బాబా గుర్‌ముఖ్ సింగ్ లు నాయకత్వాన 8 మంది పంజాబు రైతాంగ నాయకులు పెదవడ్లపూడిలో జరుగుతున్న రైతుమహాసభకువస్తున్నారు. వీరు 16వ తేదీ ఉదయం 8 గంటలకు ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడ చేరుకొంటారు.

టైమ్స్ ఆఫ్ ఇండియాపై సభాధిక్కరణ

నేరంఖాయంచేస్తూ బొంబాయి సభాహక్కుల కమిటీతీర్పు

బొంబాయి, ఏప్రిల్ 14

"టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక సంపాదకుడు శాసనసభా ధిక్కరణ నేరం చేసినట్లు నేడు బొంబాయి శాసనసభా హక్కుల కమిటీవారు నిర్ణయించారు.

ఈ పత్రిక మార్చి 26వ తేదీన "ధిక్కరణ" అనే శీర్షిక క్రింద ప్రచురించిన సంపాదకీయం ఒక శాసనసభ్యుని హక్కులకు భంగం కలిగించిందని ఆ విభాగపు సభా ధిక్కరణ నేరానికి పాల్పడిందని ఆరోపణ రాగా ఆ విషయాన్ని విచారించవలసిందిగా సభవారు మార్చి 30వ తేదీన సభాహక్కుల కమిటీని కోరారు.

ఫ్రాంక్ మోరేస్ ఇలాంటి సంపాదకీయాన్ని ప్రచురించుటకు సభవారు నిరసన తెలుపుతూ "ప్రెస్ ఆఫ్ ఇండియా" దేశద్రోహంగా తీర్మానం కోరుతూ నేవరకు ఆపత్రికకిచ్చే సౌకర్యాలన్నింటినీ రద్దుచేయాలని కమిటీవారు శిక్షార్హు చేశారు.

ఈ కమిటీలో వున్న పదిమంది సభ్యులలోనూ స్వతంత్ర సభ్యుడు శ్రీ నేవల్ భరూచా ఒక్కరు మాత్రం తమ భేదాభిప్రాయాన్ని ప్రకటించారు. ఈ నిరోధిక వైఖరివారు తర్వాత చర్చ జరుపుతారు.

సమగ్ర శాంతి సంభాషణలు

వెంటనే ప్రారంభం కావలెనని సవ్రైనా వార్తాసంస్థ హెచ్చరిక

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 14

కొరియా సమగ్ర శాంతి సంభాషణలు వెంటనే ప్రారంభం కావలెనని నేడు సవ్రైనా వార్తాసంస్థ హెచ్చరించింది.

"గాయపడిన శైలేల మార్పిడి విషయమై ఆంగీకారం కుదిరింది. ఇప్పుడు మొత్తం శైలేల మార్పిడి విషయమై చర్చలు సాగించాలి. ఈ విషయమై ఒక్క రోజుకూడా అలస్యం చేయవలసిన ఆవశ్యకత లేదు. ఒకరోజు అలస్యం చేయడం అంటే, అనవసర రక్తపాతం యుద్ధం మళ్ళీ కొనసాగుటయన్నమాట. కనుక వెంటనే సమగ్ర శాంతి సంభాషణలు ప్రారంభం కావాలి" అని సవ్రైనా వార్తాసంస్థ హెచ్చరించింది.

రాజకీయ బాధితులకు భూములు మంజూరు

మద్రాసు, ఏప్రిల్ 11

రాజకీయ బాధితులకు తాత్కాలికంగా భూములను యివ్వడం మొదలు పెట్టవలసిందనీ, భూముల మంజూరును నిలుపుదల చేస్తూ ప్రభుత్వం లోగడ పంపిన వుత్తరువులను అమలు పరచవలదనీ, ప్రభుత్వం కొత్త ఉత్తరువులను పంపినట్లు వచ్చిన వార్తలు నిరాధారమైనవని ముఖ్యమంత్రి నేడు ప్రకటించారు.

పచ్చేబుల్లై ఆఖరుకు సమాప్తమవుతుందని ప్లానింగ్ మంత్రి ప్రకటన

పరిశీలనలో కృష్ణా - పెన్నారుకూడా ఉన్నదని పార్లమెంటులో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

నందికొండ ప్రాజెక్టును సంబంధించిన పరిశీలన 1953 జూలైకి పూర్తి అవుతుందని, అటుతర్వాత ఆ ప్రాజెక్టును సంచనర్స ప్రణాళికలో చేర్చటం సాధ్యంకావచ్చునని ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యుడు చాపల రఘురామయ్యగారి ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, నందికొండ ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్లు, ఎస్టిమేట్లు, చిత్రపటాలు, కట్టడాల స్థానం, ప్రాజెక్టు స్వరూపం, మొత్తం పరిశీలనపై రిపోర్టు 1953 జులై ఆఖరుకు పూర్తి అవుతుందని భావించబడుతున్నదని తెలిపారు. నందికొండకు సంబంధించిన 200 మైళ్ళ పొడవుగల కాలువ సర్వేవూర్తి అయిందని, ఇక 100 మైళ్ళ పొడవుగల కాలువకు గుర్తులు పెట్టవలసివుందని చేర్కొన్నారు.

కృష్ణా, గోదావరి డెల్టాల ఆధివృద్ధిపై మరింత పరిశీలన జరపాలని ప్లానింగ్ కమిషన్ తీసుకున్న నిర్ణయం గత డిసెంబరులో ఇంజనీర్లు, ప్రభుత్వాల సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని తిరగ దోడడంకాదని కూడా నందా ఉన్నుటించారు.

పరిశీలన పూర్తికాగానే నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిస్తారా అని ప్రశ్నించగా, పరిశీలన ఫలితాలపై అది ఆధారపడి వుంటుందని ప్లానింగ్ మంత్రి అన్నారు. ఈ పరిశీలనలో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు కూడా చేరి వుందన్నారు.

కొత్తి రఘురామయ్య: పరిశీలన పూర్తికాగానే, నందికొండ ప్రాజెక్టును ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా?

నందా: ఒక కొత్త ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో స్థానం వీర్పరచబడింది. ఆ దృష్ట్యా చూస్తే, ఈప్రాజెక్టు ప్రణాళికలో చేర్చబడినట్లే. ప్రాజెక్టు పరిశీలనపూర్తిఅయినప్పుడు, దానిని ప్రారంభించడం సాధ్యమవుతుంది.

యస్. వి. రామస్వామి: కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు అవశిష్ట సుద్రాసు రాష్ట్రానికి తోడ్పడుతుంది. అంచుచేతనికి ప్రాధాన్యతని ఇవ్వగలరా?

నందా: కృష్ణా గోదావరి నదీ జలాలను సరిగా వినియోగించే మార్గాన్ని తెలుసుకోటమే ఈ పరిశీలన ఉద్దేశ్యం. ఈ దృక్పథంతోనే పరిశీలన సాగుతుంది.

కృష్ణానదిపై రోడ్డుబ్రిడ్జి - రెగ్యులేటరు నిర్మాణం

కృష్ణానదిపై రోడ్ బ్రిడ్జి - రెగ్యులేటర్ నిర్మాణాన్ని గురించిన కొన్ని అలస్యం కావటమంటే, అనవసర రక్తపాతం యుద్ధం మళ్ళీ కొనసాగటమన్నమాట. కనుక వెంటనే సమగ్ర శాంతి సంభాషణలు ప్రారంభం కావాలి" అని సవ్రైనా వార్తాసంస్థ హెచ్చరించింది.

చూ-ఎన్-లై ప్రతిపాదనను ఆధారంగాచేసుకొని చర్చలు ప్రారంభించే విషయమై, సం.రా.స. సేనాని మార్క్ క్లార్క్ ఇంకా ఎట్టి సమాధానం ఇవ్వని విషయం పాఠకులకు విదితమే. గాయపడిన శైలేల మార్పిడి పూర్తి అవ్వగానే ఈ విషయమై చర్చలు ప్రారంభమవుతాయని అందరూ ఆశిస్తున్నారు.

విభజనసంఘ కార్యకలాపాలు

నేడే ప్రారంభం

మద్రాసు, ఏప్రిల్ 14

"బళ్ళారి తాలూకా భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కొరకు ఎదురు చూస్తున్నామనీ, బళ్ళారి తాలూకా విషయం తేలిపోతే విభజనసంఘం పని ప్రారంభించడం తేలికఅవుతుందనీ" సీనియర్ ఉద్యోగుల విభజనసంఘ సభ్యులైన శ్రీ యస్. వెంకటేశ్వరన్ నేడు పత్రికా విలేఖరులకు చెప్పుకొచ్చారు.

ఉద్యోగులవిభజన సంఘంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వేరు యింకా తెలియ జేయలేదనీ, నాలుగైదు రోజులలో తెలియ చేయు బడవచ్చునని వెంకటేశ్వరన్ తెలిపారు. విభజన సంఘం సభ్యుడు శ్రీ వి. కె. రావుగారు రాకకొరకు ఎదురు చూస్తున్నామనీ ఆయనరాగానే కేంద్రప్రభుత్వ ప్రతినిధి వేరు తెలియు పోయినా 16 వ తేదీనుండి విభజన సంఘపు పని సాగించగలమనీ అన్నారు. విభజనసంఘం ప్రాథమిక సమావేశాలను గూర్చి కేంద్రానికి పెద్ద ఎత్తు తెలియజెయ్యకపోయినా పరవాలేదని వెంకటేశ్వరన్ గారు చెప్పారు.

సర్వేసుల విభజన ఏ ప్రాతిపదికపై జరగవలెనో విభజన సంఘం చర్చించి నిర్ణయిస్తుందనీ, ఆ ప్రాథమిక కేంద్ర ప్రభుత్వామోదానికి పంపబడగలదనీ తెలుస్తున్నది. (వి. వి.)

బళ్ళారి నగరంతో సహా తాలూకాలో 3 ఫిర్కాలు

ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని నెహ్రూకు బళ్ళారి తాలూకా శాసన సభ్యుని మెమొరాండం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

బళ్ళారి శాసనసభ్యుడు శ్రీయం. గంగప్ప, బళ్ళారి ఆంధ్ర సమితి కార్యదర్శి శ్రీ వై. యస్. హనుమంతరావుగార్లు నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని, బళ్ళారి నగరాన్ని, బళ్ళారి తాలూకాలో మూడు ఫిర్కాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిందిగా కోరుతూ మెమొరాండం సమర్పించారు.

బళ్ళారి నగరానికి మూడు వైపులా ఆంధ్ర ప్రాంతం వున్నదని, నగరంలోని జనాభాలో మెజారిటీ ఆంధ్రులని వారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు హోంమంత్రి డాక్టర్ కైలాసనాథ్ కట్జూను కలుసుకుని, ఆంధ్రరాష్ట్రంలో బళ్ళారి తాలూకాను చేర్చవలసిందిగా కోరడానికి బళ్ళారి మున్సిపల్ కౌన్సిల్ వైస్‌ఛైర్మన్, కొండరు మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు లేరు శ్రీనివాస్ వస్తాదన్, ఆంధ్రుచేత బళ్ళారి తాలూకా ధనిక వ్యాపారి నేడే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం ఆంధ్రులకు అన్యాయం చేయట మవుతుందని తెలియజెప్పారు. బళ్ళారి తాలూకా వై నేడు ప్రభుత్వం నిర్ణయిస్తుందని కొన్ని పత్రికలు ప్రకటించినవి. —సం.)

బళ్ళారి తాలూకా విషయమేగాక, ఈగరకే మైసూరుకు కలిపివేయు నిర్ణయించిన "బళ్ళారిజిల్లా తెలుగు భాగాల" విషయం పరిశీలనకు కూడా, సరిహద్దు సంఘాన్ని నియమించాలని సంజీవరెడ్డిగారు కట్జూను కోరారట.

మొత్తం తాలూకాలో కన్నడ మెజారిటీ వున్నా, బళ్ళారినగరంలో తెలుగు జనాభా ఎక్కువగనీ, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన 30 కార్యాలయాలువున్న బళ్ళారి నగర విషయమే ఆంధ్రులకు ముఖ్యమునికూడా సంజీవరెడ్డిగారు చెప్పారట.

ఆంధ్రరాష్ట్రంలో బళ్ళారిని చేర్చాలని నెహ్రూను కోరడానికి ఒక బళ్ళారి ముస్లిం రాయబారవర్గంకూడా ప్రస్తుతం ఇక్కడ వున్నది.

(మిగతా 4వ పేజీలో)

భారత రైల్వేల శత వార్షికోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

భారత దేశంలో మొట్టమొదట రైలుయింజను కూసి నూరు సంవత్సరాలౌతుంది. నాడు పోర్ బందరు దగ్గరనుంచి వాణిజ్యానికు పట్టి చిన్న రైలు మార్గం. ఈ నూరు సంవత్సరాలలోనూ దేశమంతటా కలసి 56,843 మైళ్లకు విస్తరించింది.

అది 1853 ఏప్రిల్ 16వ తేదీ. నాడు బొంబాయి సమీపంలోని పోర్ బందరు స్టేషన్ నుండి బ్యాండుసంగీతానికి గుప్పు గుప్పుమని పొగలువదులుతూ తొలి రైలుబండి సాగి ఇరువది ఒకటిన్నర మైళ్లదూరంలోవున్న తానాస్టేషనుకు చేరింది. మొత్తం రైలుమార్గం అంతే!

ఆ తర్వాత ఈ వంద సంవత్సరాలలోనూ ఆసియాలోని ఇంకేదేశంలోనూ లేనంత విస్తృతంగా రైలుమార్గాలు ఇండియాలో వ్యాప్తి చెందాయి. ఈ రైలు మార్గాల నిర్మాణానికి 850 కోట్లరూపాయల వ్యయమైంది. దక్షిణాన కేప్‌కమోరిన్ మహాసముద్రం మొదలుకొని ఉత్తరాన హిమాలయ పర్వతాలవరకు దేశంనిండా 53843 మైళ్ళ పొడవున జీవనాడుల్లా రైలు మార్గాలు అల్లుకొన్నాయి. వీటి పిట్టగోడల 292 కోట్ల రూపాయలు ఆదాయం వస్తోంది. మొత్తం 22వేల రైలు స్టేషన్లలో 7 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు.

ఈ రైల్వేలలో సుమారు 10 లక్షల మంది కొలువులు చేస్తున్నారు. వీరందరి సాలీనా జీతాలు 123 కోట్ల రూపాయలు.

భారత రైల్వేలలో ఏటా నూటకోట్ల రూపాయల విలువగల సామాను కొంటున్నారు. దేశం మొత్తంమీద 8500 రైలు ఇంజన్లు ఉన్నాయి. ఇవన్నీ సాలీనా కోటి టన్నులబొగ్గు వాడుతున్నాయి. 21 వేల ప్రయాణీకుల పెట్టెలు 205 వేల సామానువాగన్లు ఈ రైలుమార్గాలపైన పరుగులు తీస్తున్నాయి.

దేశం మొత్తంమీద 6273 స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్లన్నింటినుంచి సగటు ప్రయాణాలు చేసేవారి లెక్కలను కట్టిపెట్టినట్లు తేలింది. నిత్యం 2340 మంది ప్రయాణీకులు వ్యయం అవుతున్నది.

ఈ రైల్వేలలో సుమారు 10 లక్షల మంది కొలువులు చేస్తున్నారు. వీరందరి సాలీనా జీతాలు 123 కోట్ల రూపాయలు.

భారత రైల్వేలలో ఏటా నూటకోట్ల రూపాయల విలువగల సామాను కొంటున్నారు. దేశం మొత్తంమీద 8500 రైలు ఇంజన్లు ఉన్నాయి. ఇవన్నీ సాలీనా కోటి టన్నులబొగ్గు వాడుతున్నాయి. 21 వేల ప్రయాణీకుల పెట్టెలు 205 వేల సామానువాగన్లు ఈ రైలుమార్గాలపైన పరుగులు తీస్తున్నాయి.

దేశం మొత్తంమీద 6273 స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్లన్నింటినుంచి సగటు ప్రయాణాలు చేసేవారి లెక్కలను కట్టిపెట్టినట్లు తేలింది. నిత్యం 2340 మంది ప్రయాణీకులు

చేనేత పరిశ్రమ అభివృద్ధి బిల్లు

పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

భావీ లభించుతున్న చేనేత పరిశ్రమల అభివృద్ధికోసం మిల్లు బట్టపై రూ.ని మూడు నైసలు ప్రత్యేకపరిచే బిల్లును ఈవేళ స్టేట్స్ కౌన్సిల్ ఆమోదించడంతో బిల్లు పార్లమెంటు ఉభయసభల అంగీకారం పొందింది.

ఇక బిల్లు యిప్పుడు రాష్ట్రపతి ఆమోదానికి వెడుతుంది.

నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో యింతకు ముందు ప్రజాసభ ఆమోదించిన బిల్లుపై చర్చ జరిగింది.

వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి బిల్లును ప్రతిపాదిస్తూ నిబంధనలు నిర్లక్ష్యంచేసే మిల్లులకు ఎక్కువ జరిమానా విధించడానికి ఈ బిల్లులో ఏర్పాటు చేయబడిందన్నారు. మిల్లుబట్టపై సున్నితంగా విధించే పరిమాణం వసూలు చేసే కార్మికులకు సంక్షేమ పథకాలకు వినియోగించడం జరుగుతుందన్నారు.

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

16-4-53 గురువారం

నర్సాపురం డివిజన్ బస్ లాకౌటు

నూరుమైళ్లు దాటి నడిచే ప్రతి బస్సుపైన ఇద్దరు డ్రైవర్లు వుండాలని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం డివిజన్ మోటారు కార్మికులూ, యజమానులూ కలిసి గత సంవత్సరం మే 8 వ తేదీన ఒక ఒడంబడిక చేసుకున్నారు.

ఈ ఒడంబడికను యజమానులు ఉల్లంఘించారు. ఒక్క డ్రైవరుతోనే బస్ నడుపులకు తయారై అకస్మాత్తుగా 100 మందిపైగా కార్మికులను పని నుండి తొలగించారు. కార్మికులు లిందుకు అసమ్మతి తెలిపి, ఒడంబడికను అమలు జరపాలని కోరినందుకుగాను మొత్తం 41 బస్‌లను యజమానులు ఆపివేసి లాకౌటు ప్రకటించారు.

మోటారు కార్మికులు పరిశ్రమయొక్క స్థితిగతులను దృష్టిలోపెట్టుకుని రాజీ ప్రతిపాదనలు చేసినా, ఆ ప్రతిపాదనలను లెక్కచేయకుండా లాకౌటు కొనసాగిస్తున్నారు.

పూర్వంవలనే లాభాలు రావటంలేదని అకస్మాత్తుగా ఇంత మంది కార్మికులను నిరుద్యోగులుగా చేయుటకు నర్సాపురం డివిజన్ మోటారు యజమానులు చేస్తున్న ప్రయత్నాలను యావత్ప్రజా నీకం నిరసించుతున్నారు. 13వ తేదీన తాడేపల్లిగూడెం, భీమవరం, ప్రకాశరావుపేట మొదలైనచోట్లనుండి మోటారు కార్మికులందరు తమ కార్మికుల కోర్కెలపట్ల సానుభూతి తెలుపుతూ సమ్మె జరిపారు.

బస్సుయజమానులపై ప్రభుత్వము విధించిన సర్‌చార్జీలవల్ల మోటారు కార్మికులూ వారి సంఘాలుతప్ప ఎవరూ సానుభూతి వ్యక్తంచేయలేదు. నిర్బంధ సమ్మెలు జరిపి ఈ ఆందోళనలో యజమానులకు తోడ్పడ్డారు. ప్రభుత్వం విధించిన ఈ అదనపు బరువులను కార్మికుల సహకారంతో ప్రతిఘటించుటకు బదులు యజమానులు ఈ బరువులను కార్మికులమీదికి త్రోయ ప్రయత్నించుట పూర్తిగా అక్రమం. వందలాది మోటారు కార్మికులను నిరుద్యోగానికి గురిచేయ ప్రయత్నించడం కేవలం అన్యాయానికి ఒడిగట్టడం తప్ప వేరుగాదు.

అందుచేతనే నర్సాపురంలో మధ్యవర్తి నిలుపుచేయించిన సయోధ్యాపద్ధతి ప్రభుత్వం, మద్రాసు లేబర్ కమిషనరు — యజమానులను ఎంతమాత్రం లాకౌటు విరమింపనిలసిందని, లాకౌటును పూర్వం బస్‌లు ఏవిధంగా నడుస్తున్నవో ఆ విధంగానే సమస్యలు సూచన చేశాను. అవసరమైతే ఈ తగాదాను ట్రిబ్యునల్ విచారణకు పంపడంద్వారా ఈ తగాదా లాకౌటు నుంచి విరమించి తమ బస్సులను నడుపుతున్న యజమానులను నిరుత్సాహ పరుస్తున్నారని కూడ తెలుపుతోంది.

కార్మికులతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించడమేగాకుండా, బస్సులను అక్రమంగా ఆపుచేసిన యజమానులు కార్మికుల సహకారంతో ప్రతిఘటించుటకు బదులు యజమానులు ఈ బరువులను కార్మికులమీదికి త్రోయ ప్రయత్నించుట పూర్తిగా అక్రమం. వందలాది మోటారు కార్మికులను నిరుద్యోగానికి గురిచేయ ప్రయత్నించడం కేవలం అన్యాయానికి ఒడిగట్టడం తప్ప వేరుగాదు.

సెంటుసే లాకౌటును అప్రజాస్వామికంగా ప్రభుత్వం సమర్థించడం శోచనీయం. ట్రిబ్యునల్ విచారణకు పంపడంద్వారా ఈ తగాదా లాకౌటు నుంచి విరమించి తమ బస్సులను నడుపుతున్న యజమానులను నిరుత్సాహ పరుస్తున్నారనీ, లాకౌటు ఎత్తివేయకుండా ట్రిబ్యునల్ విచారణకు పంపడం వల్ల లాకౌటు మరికొంతకాలం కొనసాగడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదనీ కార్మికులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం తన వైఖరిని పునఃపరిశీలించి, లాకౌటు ఎత్తివేయడానికి, ట్రిబ్యునల్ విచారణకు పంపడానికి ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి కృషిచేయాలి.

రాయలసీమలో పది లక్షల ఎకరాల సాగుకు పథకం

ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభలో ప్రధాన కార్యదర్శి నివేదిక

నూతన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని రద్దుచేసి రాయలసీమ ప్రాజెక్టులను ఐదేండ్లలో పూర్తిచేయాలని విజ్ఞప్తి

నిడ్జేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం తీసుకొని మరో 30 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలని సూచన

నెదవల్లపూడి, ఏప్రిల్ 15

ఈవేళ సాయంత్రం యిక్కడ ప్రారంభమైన సప్తమ ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ ప్రతినిధుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు మహాసభ నివేదికను ప్రవేశపెడుతూ, రాయలసీమలో పది లక్షల ఎకరాల సాగుకు ఒక సమగ్రమైన పథకాన్ని సూచించారు. నెల్లూరు, గుంటూరు జిల్లాలలో 20 లక్షల ఎకరాలు, నల్లగొండ వరంగల్ జిల్లాలలో 9 లక్షల ఎకరాలు సాగులోకితెచ్చే సిద్దేశ్వరం నందికొండ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకొని, దాన్ని పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని కోరారు. రాయలసీమ ప్రాజెక్టుల కవసరమయే సు. 25 కోట్ల రూపాయలు మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దుచేయడం ద్వారా మద్రాసు ప్రభుత్వమే అయిదేండ్లలో పూర్తిచేయవచ్చునని కూడా స్పష్టంచేశారు. నివేదికలోని ప్రధాన భాగాలు దిగువ యిస్తున్నాం.

ఎన్నికల అనంతరం 1952 మార్చి నుండి రాష్ట్రీ రైతుసంఘం ఆ ఫీసు తెరవబడి సక్రమంగా పనిచేస్తోంది. ఈ ఏడాది కాలంలో కేంద్ర, రాష్ట్ర



ఆంధ్ర రైతాంగంకొరకు ప్రాణాలర్పించిన అమరవీరుడు అనుమర్లపూడి

ప్రభుత్వాల నిరంకుశ ప్రజా వ్యతిరేక వైఖరిని, విధానాలను ఎదిరిస్తూ శాసనసభ, పార్లమెంటులోని రైతు నాయకులు, బయట రైతుసంఘాలు తీవ్రంగా కృషిచేయటం జరిగింది. ఆంధ్ర రైతాంగమే గాక మొత్తంమీది యావత్ దేశం రైతాంగం చెప్పుకోతగిన ఘనవిజయాలను సాధించాయి.

కృష్ణా - పెన్నారు నిర్మించి, కృష్ణానదీ జలాలను తమిళ ప్రాంతాలకు తరలించాలన్న మద్రాసు ప్రభుత్వ కుట్రలను జయప్రదంగా ఓడించాము. ఆంధ్రజాతి అభిమతాలకు అనుగుణంగా భోస్లాకమిటీ రిపోర్టు వచ్చేటట్లు చేయగలిగాము. ఆంధ్రప్రజల రాష్ట్రైక్యాంశాన్ని జాతీయ సురక్షితమని ఈకడిచి, రాష్ట్రాన్ని ఏర్పాటు చేయ నిరాకరించిన ప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజలు సాగించిన మహోద్యమంలో రైతాంగం సముచితపాత్ర వహించింది. ధ్వీపాలకులను దిగివచ్చేట్లు చేసి స్వరాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోగలుతున్నాం. రాయలసీమలో కరువులేదని బుకాయించు తన బాధ్యతను తప్పించుకో జూచిన ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాము. లక్షల సంఖ్యలో ప్రజా సమీకరణచేసి ప్రభుత్వం కొంతవరకయినా కరువునివారణ కార్యక్రమానికి పూనుకునేట్లుచేసాం. ఇలాగే ప్రభుత్వ సరుచాట్ల ద్వారా, ఆభిక్షుక్ష మన్ను ద్విగ్ వ్యవసాయాలకు వ్యతిరేకంగా పోరాడాము. బూందారీ, ఈఆందారీ సమస్యలు, అటవీసమస్య, చెరకు, పొగాకు ధరలు, బంజర్ల సాగు మొదలైన అనేక సమస్యలను తీసుకొని పనిచేసాం.

కృష్ణానదీ జల ప్రాజెక్టులు

గత వీడుజారకాలంలో రాష్ట్రీ, జిల్లా తాలూకా మండలాల ప్రాజెక్టులు నిర్మానానికై తీవ్రమయిన ఆందోళన జరిగింది. కృష్ణవేటిని దక్షిణాంధ్రకి తరలించడానికి మద్రాసు ప్రభుత్వం కృష్ణా - పెన్నారు స్కీమును నిర్మించు తలపెట్టింది. దానిలోభాగంగా కొందమ్ము, నెల్లూరుజిల్లాలలోని తమ వెంట నేసుకోవటం జరిగింది. కాని ఈ స్కీము విషాలను తెలుసుకొన్నక ఆంధ్ర ప్రజలు దీన్ని వ్యతిరేకించిన ఫలితంగా కృష్ణా గోదావరి వరదలపై ఏ ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చాలో పరిశీలించి, రిపోర్టు చేయడానికి భోస్లా కమిటీని నియమించడం, ఆ కమిటీ 1952 ఫిబ్రవరిలో మన రాష్ట్రానికి వచ్చి, వివిధ ప్రాజెక్టు స్థలాలను పరిశీలించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవటం అందరికీ తెలిసిందే.

రాష్ట్రీ రైతుసంఘం, ఈ ప్రాజెక్టుల సమస్యను చర్చించి కృష్ణాలోయ అభివృద్ధికి సిద్దేశ్వరం, నందికొండ, పులిచింతల మూడు ప్రాజెక్టులూ అవసరమనీ, ఇవి ఒకే పథకంలోని భాగాలని భోస్లాకమిటీముందువుంచింది. సిద్దేశ్వరం నందికొండ, గండికోట ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని బ్రహ్మాండమయిన ఆందోళన చేసింది. దీనితో అన్ని ప్రాంతాలవారునిక్కచ్చిగా నందికొండతోపాటు సిద్దేశ్వరం కావాలని, సిద్దేశ్వరంతోపాటు నందికొండ కావాలని ప్రచారం సాగించారు.

ప్రాజెక్టు మహాసభలు

మార్చిలలో 23-4-52 న నందికొండ ప్రాజెక్టు మహాసభను జరిపి ఒక కమిటీని ఎన్నుకోవటం జరిగింది. అటు తర్వాత నందాల్లలో రాయలసీమ ప్రాజెక్టుల మహాసభ తెలంగాణాలో నందికొండ ప్రాజెక్టు మహాసభ, జగ్గయ్యపేట (కృష్ణాజిల్లా), సత్తెనపల్లి (గుంటూరు), ప్రొద్దుటూరు (కడప), పామూరు (నెల్లూరు)లలో వందల మంది ప్రతినిధులతో వేలమంది ప్రజా సమీకరణతో పెద్ద యెత్తున ప్రాజెక్టుల మహాసభలు జరిగాయి. వీటికి మొత్తం 70 వేల మంది ప్రజలు వచ్చారు. 60 వేల గళతంత్రాలతో మీటింగ్లు, ముఖాబ్లు, వందల చెల్రిగ్రాలు కేంద్ర ప్రభుత్వం పైన, స్టానింగ్ కమిటీపైన కురిపించడం జరిగింది. అంతవరకు నోరు మెదపని ఆంధ్ర కాంగ్రెసుకూడా ఊపెక్కిస్తూగా వచ్చిన ఈ ప్రచారంతో కదలవలసి వచ్చింది. చాలా మీరు అపవేల, ఎంబలసీమ, పర్కిమ, తెలంగాణా ప్రజాసంఘం, అన్ని పార్టీలు, ప్రజా సంస్థలు ఆందోళన సాగించాయి. ఫలితంగా కృష్ణా - పెన్నారు పంచవర్ష ప్రణాళికలో చేర్చబడలేదు, మొత్తం మీద ఆంధ్రులకు రాష్ట్రం ఇవ్వటానికి అనుగుణంగానే భోస్లాకమిటీ రిపోర్టు వచ్చింది. ఇది మనం ఎంచిన గొప్ప విజయం.

ఈ విభాగంలో మొదటెంటనే కె. సి. కెనాల్‌ను అభివృద్ధిచేసి కడప, కర్నూలు జిల్లాలలోని 8 లక్షల ఎకరాలకు నీటి పారకాన్ని కలుగజేయటానికి, కావలి కనుపూరు కాల్వలద్వారా నెల్లూరులో 2 లక్షల ఎకరాలు సాగుచేయటానికి సూచన చేయబడింది. దీని తర్వాత నందికొండను హైదరాబాదు ప్రభుత్వంతో కలసి జాయంట్‌గా నిర్మించాలని, ఆటుతర్వాత సిద్దేశ్వరం, ఆభిక్షుక్ష పులిచింతల నిర్మించాలని భోస్లా కమిటీ సూచించింది. గండికోటకు నష్టం చేయడానికి కృష్ణాలో నీరులేదనిచెప్పింది. ఇదే సమయంలో మద్రాసు ప్రభుత్వ వత్తిడివైపై చెంగల్పట్టు జిల్లాలో ప్రారంభంలోనే 2 లక్షలకు ఆటుతర్వాత యింకా హెచ్చించడానికి కృష్ణా నీటిని పంపడానికి సూచించడం జరిగింది.

గండికోటను కృష్ణా పథకంలో చేర్చకపోవటం, సిద్దేశ్వరం ప్రాజెక్టును రెండవ దశలో నిర్మించాలని భోస్లా కమిటీ సూచించడాన్ని అవకాశంగా తీసుకొని రాయలసీమలోని కొందరు అవకాశవాదులు సర్కారు ఆంక్షలపై వ్యతిరేకంగా పెద్ద ప్రచారం లేవదీశారు. కడప, కర్నూలు జిల్లాలలో ప్రాజెక్టులపై జయప్రదంగా ఆందోళన చేసిన రైతుసంఘాలను దెబ్బకొట్టాలనీ, ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల మనుసు ఘాపియన్సులాగా పోజు చేసుకోవచ్చునని వీరి ఉద్దేశ్యం. మద్రాసు ప్రభుత్వం రాయలసీమ - సర్కారుజిల్లాలవారు నీరులేకుండా చేస్తానని కడప కోటిరెడ్డిగారు అన్నాసుబాబట్టి సిద్దేశ్వరాన్ని ముందు నిర్మించాలన్నారు.

నెల్లూరువారు కొందరు పోకసరిగా రిజర్వాయరును వెంటనేనిర్మించాలంటున్నారు. గండికోటనిర్మిస్తే పెన్నకెట్లాగో దెబ్బ లేగులుతుంది. కాబట్టి సిద్దేశ్వరం నుండి నీరు వచ్చేవరకు గండికోట నిర్మించరాదని వాదిస్తున్నారు.

భోస్లా కమిటీ సూచనలను కొద్దిగా సవరిస్తే రాయలసీమకు తక్షణ సలితాలు వస్తాయనే యదార్థాన్ని గానీ, నందికొండక్రింద సాగుకువచ్చే ప్రాంతములోని గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకేగాక రాయల సీమతో సమానంగా కరువు కాటకాలకు గురిఅవుతున్న నల్గొండ, వరంగల్లు జిల్లాలలోని 9 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందనే విషయాన్ని గాని వాదనలు తెచ్చేవారు గమనించుట లేదు. ఈ వాద వివాదాలమధ్య మద్రాసు ప్రభుత్వము ప్లానింగు కమీషనులోని లేమిళ నాయకులూ భోస్లా కమిటీ రిపోర్టుకు వ్యతిరేకంగా కృష్ణా - పెన్నారు కోసం కావలసిన తతంగమంతా చేసుకుంటున్నారనే విషయం కూడా వెనుకకు పోయింది.

రైతుసంఘ సూచనలు

భోస్లాకమిటీ సూచించినట్లుగా కె. సి. కెనాల్‌ను అభివృద్ధి చేయటంద్వారా వచ్చే 8 వేల క్యూసెక్కుల నీటిని పూర్తిగా కడప, కర్నూలుజిల్లాల అభివృద్ధికే వినియోగించాలి. కె. సి. కెనాల్ క్రింద ఆయకట్టు 3 లక్షల ఎకరాలు. ఈ కాల్వ ద్వారా ఇప్పటికే 2 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. ఈ కాల్వ ద్వారా ఇంకా 1 లక్ష ఎకరాలు సాగులోకి తేవచ్చు. ఈ కాల్వ ద్వారా ఇంకా 1 లక్ష ఎకరాలు సాగులోకి తేవచ్చు. ఈ కాల్వ ద్వారా ఇంకా 1 లక్ష ఎకరాలు సాగులోకి తేవచ్చు.

శ్రీ వై. వి. కృష్ణారావు

తూర్పు కాల్వకుతోడు పశ్చిమకాల్వను కూడా తవ్వించాలి. గండికోటను కూడా పెంటనే నిర్మించి వై కాల్వ ఉపయోగానికి పోగా మిగిలివున్ననీటిని గండికోటకు అందించాలి. ఈ విధంగా చేస్తే పెన్నానీటితో సాగులోకివచ్చే 50 వేల ఎకరాలే గాకుండా గండికోట క్రింద మరికొంత విస్తీర్ణం ఇప్పటినుండే సాగు అవటానికి అవకాశం వుంటుంది. ఇందువల్ల కడప, కర్నూలు జిల్లాలలో ప్రస్తుతం కె. సి. కెనాల్ క్రింద సాగులోవున్న లక్షాముప్పయివేల ఎకరాలకు నీటి స్థిరత్వంటి వుండటమే గాక, తూర్పు పశ్చిమకాల్వలక్రింద 4 లక్షల ఎకరాలు, గండికోటక్రింద 50 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. అంతే గాక సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, గండికోటకు నీరు అందిస్తే సాగులోకివచ్చే మరో లక్ష ఎకరాలు మినహాయిస్తే కడప, కర్నూలు జిల్లాలలో కృష్ణా - పెన్నారు క్రింద తలపెట్టిన భూమి అంతా సాగులోకి వస్తుంది. 15 కోట్ల రూపాయల ఖర్చుతో 2, 4 ఏండ్లలోగా నిర్మాణం పూర్తి అయి ఫలితం చేతికొస్తుంది. కావలి కనుపూరు కాల్వలకు నందికొండ కుడికాల్వనుండి చెంగల్పట్టు జిల్లా సాగుకుగాను పంపాలని సూచించిన నీటిని ఉపయోగించవచ్చును. ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా ఎవరికివారు తమ విషయం మాత్రమే ఆలోచించి, జాతి మొత్తం ప్రయోజనాలను చూడకపోవడం ఎంతో లోపం అవుతుంది.

మైన సూచించిన విధంగా కె. సి. కెనాల్ అభివృద్ధి, తూర్పు పశ్చిమ కాల్వల నిర్మాణం, గండికోట, తుంగభద్ర ఎగువ కాల్వల నిర్మాణం తక్షణమే చేపట్టి సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలి. ఇందుకు 25 కోట్ల ఖర్చుతో 5 ఏండ్లలోగా వీటిని నిర్మించవచ్చు. ఆప్పటి ఆంధ్ర ప్రాంతంలోను, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలోను 10 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి, కరువునివారణకు తోడ్పడుతుంది. పుర్యాసాన నిషేధాన్ని ఎత్తివేస్తే ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమయిన డబ్బు లభిస్తుందికూడా.

కాబట్టి నిత్యం కరువు నివారణకు గాను కె. సి. కెనాలు అభివృద్ధి, గండికోట, తుంగభద్ర ఎగువ కాల్వల నిర్మాణము కొన్ని ప్రభుత్వం తీసుకోవాలనీ, సిద్దేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో చేర్చి కామోపెరేషన్ ద్వారా ప్రాజెక్టులు పూర్తిచేసి, ఆ నీటిని ఆంధ్ర తమిళ ప్రాంతాలకు పంచాలని కోరుతున్నాము.

ఆంధ్ర రైతు ఉద్యమ నిర్మాతలు

శ్రీ సంఘూరి ప్రసాదరావు

శ్రీ చలసాని వాసుదేవరావు

రాయలసీమ కరువు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంలో రాయలసీమ నీటి వనరుల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. 1936-39 వరకు, 1946 నుండి నేటి వరకు పరిపాలన సాగిస్తున్న కాంగ్రెసు వారి హయాములో కూడా ఈ జిల్లాల ప్రాజెక్టుల నిర్మాణంపై కృషి చేయలేదు.

కొన్ని సంవత్సరాలుగా పంటలు పండకపోవడం, 1951 లో పంటలు పూర్తిగా దెబ్బతినటంతో రాయల సీమలోను, గుంటూరు, నెల్లూరుజిల్లాల మెట్ట ప్రాంతాలలోను 52 లో కరువు తీవ్రరూపం దాల్చింది. ఈ కరువుకు ముఖ్యంగా గురి అయినది దాదాపుగా నూటికి 50 మందిగా వున్న వ్యవసాయ కూలీలు, చేనేత కార్మికులు, యితర చేతి వృత్తులవారు. పైతాంగం కూడా కరువుబారినుండి తప్పించుకోలేక పోయింది. వ్యవసాయ కూలీలు వారాల తరబడి పస్తు లుండి వేలు లక్షల సంఖ్య లో వలసపోయారు. దేవదారాసు, కలబంద గడ్డలు, చింత విక్కెలు, ఈతగుజ్జు మొదలైనవాటితో జీవయాత్ర సాగించవలసి వచ్చింది. నీరు, మధ్యతరగతి, రైతుల యిండ్లలో సహితం పస్తులుండడం సర్వసాధారణమైపోయింది. ఈ సమస్యను కడప, అనంతపురం జిల్లాలలోని రైతుసంఘాలు 1951 అక్టోబరు, నవంబరు నెలలలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఆకలియాత్రలు జరిపాయి. అటుతర్వాత ఎన్నికల కార్యక్రమంలో మునిగిపోవటం వలన యీ సమస్యపై పెద్దగా కేంద్రీకరించి పనిచేయలేకపోయినా, ఎన్నికలు అయిన వెంటనే రైతుసంఘం కార్యకర్తలే ప్రధానపాత్ర వహించారు.

ఐక్య క్షామనివారణ కమిటీ తరపున కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారు చేసిన విజ్ఞప్తి మనసరించి వైజాగ్ లోని 5 ప్రజాసంస్థలు - రైతు, కార్మిక, యువజన, మహిళా, ఛడ్ క్రాప్ సంఘాలు - నాలుగు లక్షల ఇరవైవేల రూపాయలు నిరాళంగా పంపించాయి. సోవియట్ రష్యా లోని కార్మిక సంఘాలు 10 వేల టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల బియ్యం, 5 లక్షల పాల పొడి డబ్బాలు, 2½ లక్షల డబ్బు పంపబడింది. ఇదేవిధంగా ప్రపంచ ప్రజాతంత్ర యువజనసంస్థలూ నేటికిన్నిలలోడిమాంసంపంపాయి. సోవియట్ ప్రభుత్వం వైజాగ్ విశాఖలు ఐక్య క్షామనివారణ సంఘానికి ఇవ్వడానికి వీలులేదని, తమ జేబు సంస్థగాయున్న చెడ్ క్రాసుకు ఇవ్వాలని పట్టుపట్టింది. ప్రాణ పీడితులకు ఫిర్యాదు చేయటమే తప్ప కర్తవ్యాన్ని చేయటంలో తమ ప్రభుత్వాలు, సహకార్), ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు ఆంధ్రదేశంలో నేటి మంత్రి నీలంసంజీవరెడ్డిలను కలిసి కరువు గురించి ప్రభుత్వంచే గుర్తింప చేయడానికి ఒక పర్యాయం, మే నెల వర్షాలతో కరువుపోయింది అన్నప్పుడు రెండవ పర్యాయం, అక్టోబరు వర్షాల తర్వాత మూడవ పర్యాయం, తిరిగి యీ నాడు పంటలు పండాయని కరువు నివారణ కార్యక్రమం కట్టిపేస్తున్న సందర్భంలో నాల్గవ పర్యాయం అన్ని జిల్లాలలోని తాలూకా ఆఫీసులకు ఆకలియాత్రలు జరుపుట జరిగింది. ఈ ఏడాది మొదట్లో మూడు మాసాలలో గ్రామ ప్రాంతంలో ఆకలి చూడ్లో చొచ్చిన ప్రజా సంఖ్య 2 లక్షల మందికి పైగానే.

ప్రభుత్వం ఇదివరకు నిర్మాణం పనులను ప్రారంభించడంలోనూ, జీవన స్థితి గణాంకాలను మంజూరు చేయడంలోనూ, కరువు కోరలు తెరవటంలోనూ చూపుచున్న అలసత్వానికి, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తాలూకా ఆఫీసుల్లో

(మిగతా 8 వ పేజీలో)

1953 ఏప్రిల్ 16 గురువారం
విజయ సంవత్సర
వైశాఖ శుద్ధ
తదియ రా. 8 - 24
కృత్తిక రా. 9 - 54

లేఖలు

తాళ్లు, ఊతల పన్ను నేరుగా రైతులకివ్వాలి

మహాశయా!

గీత గీసిన తాడి, ఈతచెట్లకు శిస్తును ఇంతవరకూ కలాలీలు నేరుగా రైతులకే యిచ్చేవారు. ఈ సంవత్సరంనుంచి దానిని కూడా పన్నుతోపాటు గవర్నమెంటు వసూలుచేసి, రైతులకిస్తుందని నిర్ణయించారు.

ఈ పన్నును తెచ్చుకోడానికి రైతులు తాలూకాఫీసుకు తిరగడంలో పున్న వ్యయ ప్రయాసలేగాక, అధికారికిచ్చే లంచాలుకూడా దుర్భరం అవుతాయి. గనక, ఆ మత్తాను ప్రభుత్వము శిస్తులో జమకట్టుకోవడమో, లేక పట్టేలు, పట్వారీలద్వారా రైతుకు నేరుగా అందజేయడమో చేయాలని కోరుతున్నాను.

మంచికంటి రామకృష్ణారావు,
వరంగల్ జిల్లా రైతుసంఘం -
ఉపాధ్యక్షులు.
14—4—53

సభలుసమావేశాలు

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏప్రిల్ 22, 23 తేదీలలో ఉయ్యూరులో జరుగుతుంది.

వైజాయింపు సమ్మెలుకూడాజరిగాయి. కొన్నిగంటలు మొదలుకొని ఒకటిన్నర రోజులు వైజాయింపు సమ్మెలు చేసిన ఉదాహరణలుకూడా వున్నాయి. తాడి పత్తి, పుంగనూరు, వజ్రాలు. ఈ ఆందోళనతో ప్రభుత్వం కదలి, కొంతవరకైనా ప్రమాణనివారణ కార్యక్రమాలపై పూనుకోవాల్సి వచ్చింది. ఇది వుద్యమం సాధించిన ఘనవిజయం.

ఐక్య క్షామనివారణ కృషి

రాష్ట్రీ రైతుసంఘం వివిధ పార్టీల, ప్రజాసంస్థల, ఉదార స్వభావుల నందరినీ కలిపి ఐక్య క్షామనివారణ కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీ తరపున సర్కారు జిల్లాలలో 2000 బస్తాలధాన్యం, రు. 80,000-0-0 విరాళాలు వసూలు చేయడం జరిగింది. నీటితో ప్రాణప్రాంతాలలో 50 సంకటి కేంద్రాలు తెరచి క్షామపీడితులకు సహాయం అందజేయ బడింది. నిధి కమిటీల్లోగాని, పంపకంలోగాని రైతుసంఘం కార్యకర్తలే ప్రధానపాత్ర వహించారు.

ఐక్య క్షామనివారణ కమిటీ తరపున కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారు చేసిన విజ్ఞప్తి మనసరించి వైజాగ్ లోని 5 ప్రజాసంస్థలు - రైతు, కార్మిక, యువజన, మహిళా, ఛడ్ క్రాప్ సంఘాలు - నాల్గు లక్షల ఇరవైవేల రూపాయలు నిరాళంగా పంపించాయి. సోవియట్ రష్యా లోని కార్మిక సంఘాలు 10 వేల టన్నుల గోధుమలు, 5 వేల టన్నుల బియ్యం, 5 లక్షల పాల పొడి డబ్బాలు, 2½ లక్షల డబ్బు పంపబడింది. ఇదేవిధంగా ప్రపంచ ప్రజాతంత్ర యువజనసంస్థలూ నేటికిన్నిలలోడిమాంసంపంపాయి. సోవియట్ ప్రభుత్వం వైజాగ్ విశాఖలు ఐక్య క్షామనివారణ సంఘానికి ఇవ్వడానికి వీలులేదని, తమ జేబు సంస్థగాయున్న చెడ్ క్రాసుకు ఇవ్వాలని పట్టుపట్టింది. ప్రాణ పీడితులకు ఫిర్యాదు చేయటమే తప్ప కర్తవ్యాన్ని చేయటంలో తమ ప్రభుత్వాలు, సహకార్), ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు ఆంధ్రదేశంలో నేటి మంత్రి నీలంసంజీవరెడ్డిలను కలిసి కరువు గురించి ప్రభుత్వంచే గుర్తింప చేయడానికి ఒక పర్యాయం, మే నెల వర్షాలతో కరువుపోయింది అన్నప్పుడు రెండవ పర్యాయం, అక్టోబరు వర్షాల తర్వాత మూడవ పర్యాయం, తిరిగి యీ నాడు పంటలు పండాయని కరువు నివారణ కార్యక్రమం కట్టిపేస్తున్న సందర్భంలో నాల్గవ పర్యాయం అన్ని జిల్లాలలోని తాలూకా ఆఫీసులకు ఆకలియాత్రలు జరుపుట జరిగింది. ఈ ఏడాది మొదట్లో మూడు మాసాలలో గ్రామ ప్రాంతంలో ఆకలి చూడ్లో చొచ్చిన ప్రజా సంఖ్య 2 లక్షల మందికి పైగానే.

ప్రభుత్వం ఇదివరకు నిర్మాణం పనులను ప్రారంభించడంలోనూ, జీవన స్థితి గణాంకాలను మంజూరు చేయడంలోనూ, కరువు కోరలు తెరవటంలోనూ చూపుచున్న అలసత్వానికి, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తాలూకా ఆఫీసుల్లో

(మిగతా 8 వ పేజీలో)

విజయవాడ విశేషాలు

కార్మిక విద్యాలయం, రవీంద్ర ఆర్టు థియేటర్ల ప్రారంభ సభలు ఈనెల 11 నుండి

విజయవాడ, ఏప్రిల్ 14

స్థానిక కొత్తపేట యువకులుస్థాపించిన కార్మిక విద్యాలయం, రవీంద్ర ఆర్టు థియేటర్ల ప్రారంభ సభలు ఈనెల 11 నుండి, 13 వరకు సైభవోపేతంగా జరిగాయి. మామూలు కాగితపు అట్టలతో మనోహరమైన స్టేజినిర్మించారు. ముందు భాగంలో మృత్తికలు – శోభనాద్రి, కనకయ్య, ఆప్సానాలు చిత్రాలు అలంకరించారు. 3 రోజులపాటుసభలు, వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

మొదటిరోజు సభలో పట్టణకమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వర్రావు గారు ప్రసంగించారు. "అన్నా చెల్లెలు" నాటిక ప్రదర్శించబడింది.

2 వ రోజు సభలో రైల్వే కార్మిక నాయకులు శ్రీ బూరాడ సీతామ్మ గారు ప్రసంగించారు. సినారే. గర్వభంగం, గంగిరెద్దు, ఎవరు దొంగ నాటికలు ప్రదర్శించారు.

ఆఖరురోజు నిన్న జరిగిన సభలో శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు గారు ప్రసంగించుతూ, మద్రాసు అసెంబ్లీ సమావేశం సమీక్షచేశారు. ప్రజాసోషలిస్టు – లోక్‌పార్టీల ప్రజావ్యతిరేక పంథాను నిశితంగా విమర్శించారు. సభకు స్థానిక ప్రముఖులు శ్రీ పొట్నూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

మార్వల్ స్టాలిన్‌కు జోహార్లర్పించుతూను, విజయవాడలో ఆటల లష్టం నిర్మాణం చేయాలనీ, అన కట్టబద్ధ రోడ్డురైజ్ – రెగ్యులేటర్ లను తక్షణంనిర్మించాలనీ, పవర్ కట్ పాగగొట్టానికి తగు కట్టుదిట్టాలు చేసి, బొగ్గుదళారుల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలనీ మొదలైన తీర్మానాలు సభలో గావించారు.

సభానంతరం 'ఇదా ప్రపంచం' అను నాటిక చక్కగా ప్రదర్శించ బడింది.

మహాసభ జయప్రదం గావడానికి సాయపడిన వివిధ ప్రముఖులకు, నాటక దళాలకు శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులుగారు కృతజ్ఞత తెలియచేశారు.

సదరన్ రైల్వే లైసెన్సు పోర్టర్ల మహాసభ

సదరన్ రైల్వే లైసెన్సుడ్ పోర్టర్సు యూనియన్ 9 వ వార్షిక మహాసభ యీ నెల 25వ తేదీన విజయవాడ వించి పేటలో యూనియన్ ఆఫీసు లో జరుగుతుంది. శ్రీ బూరాడ సీతారామయ్యగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఎ. ఆంజనేయులుగారు సభను ప్రారంభిస్తారు. శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు, మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. వి. యస్. చలపతిరావు, ప్రముఖ కార్మిక నాయకులు సభలో ఉపన్యసిస్తారు. సాంస్కృతిక ప్రదర్శనలుంటాయి.

సదరన్ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, విజయవాడ

సౌత్ యూనియన్ విజయవాడ శాఖ 27 వ వార్షికోత్సవం యీ నెల 19 వ తేదీన జరుగుతుంది. ఈ సంబర్భంలోనే సాయంత్రం 4 గంటలకు ప్రజల చరిత్ర అనే నాటిక ప్రదర్శించబడుతుంది. ఈ సందర్భంగా ఈ ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

ఆంధ్ర సాంస్కృతిక వారోత్సవాలు

శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం ఆభ్యర్థ్యాన ఆంధ్ర సాంస్కృతిక వారోత్సవములు మే 24 నుండిప్రారంభమగుతాయి. ఈ సందర్భమున పత్రికా, గ్రంథ, కళా ప్రదర్శనములు, నాటక, నాటికా ప్రదర్శనములు, వ్యాస రచన, వాగ్వాద పోటీలు, ఏర్పాటు చేయబడ్డాయి. పోటీలలో ప్రోల్గొనదలచుసమాజములు, దళములు గాని మే 10 వ తేదీలోగా కార్యదర్శి పేర దరఖాస్తులు పంప వలెను అని నిర్వాహకులు ప్రాస్తున్నాము.

రిక్రూటింగ్ మెంటుకు వ్యతిరేకంగా విశాఖనౌకా కార్మికుల పోరాటం

ఆంధ్ర కార్మికవర్గమంతా అండగా నిలబడాలని శ్రీ ఎం. వి. భద్రం గారి విజ్ఞప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 14

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ యమ్. వీరభద్రం (ఎం. ఎల్. ఏ.) గారు లీ విధంగా ప్రకటిస్తున్నారు:

విశాఖపట్నంలోని నౌకా నిర్మాణ పరిశ్రమను పంచవర్ష ప్రణాళికలోపెట్టి పరిశ్రమాభివృద్ధికిగాను కేంద్ర ప్రభుత్వం రూ 14 కోట్లు కేటాయించింది. ఏడేళ్ళ అవధిపు పనిగావున్నదనే సెపంతో 813 మంది కార్మికులను బర్తరఫ్ చేసింది. వీరిలో సుమారు సగంమంది వివిధరకాల పనులలో నిపుణులే సంపాదించినవారే. ఒకమూల పంచవర్ష ప్రణాళికద్వారా దేశంలో నిపుణతి పెంచడానికే అని చెబుతూ రెండవమూల ఆట్టి నిపుణత సంపాదించినవారిని బర్తరఫ్ చేయడం కేంద్ర ప్రభుత్వపు నివాలకోరు పారిశ్రామిక విధానానికొక నిదర్శనం.

గత సెప్టెంబరులో పనిలేదనే సాకుతో కొన్నివందల కార్మికులను కంపెనీయాట వుంచినప్పుడు (1) పని మట్టు తియారుచేసే యంత్రాన్ని (2) కంపెనీ నెల్లూరు కొరత వుంటుంది కనుక రిబిటర్సుకు వెళ్ళండు సేర్పించమని (అది అమలు జరిపితే ఈపాటికి రిబిటర్సు అందరు వెళ్ళర్సు అయేవారు) (3) మేనేజిమెంటుయొక్క తలబరు భుభుచలను లగ్గించమని చేసిన సూచన లన్నింటిని కేంద్రప్రభుత్వం తిరస్కరించి కనీసం లేబర్ యూనియన్‌తో సయినా సంప్రదించకుండా 813 మంది కార్మికులను బర్తరఫ్ చేసింది.

ఈ పరిస్థితుల్లో గత్యంతరం లేక కార్మికులు ది 22-4-53 నుండి సమ్మెకు సిద్ధమవుతున్నారు. కావున ఆంధ్ర దేశంలోని కార్మికులందరూహింసుస్తాన్ నౌకా నిర్మాణ కార్మికులకు అండగా నిలబడాలనియు, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి బర్తరఫ్ నోటీసులు ఊపసంహరించుకోసేటట్లు అందోళన చేయాలనియు కోరుతున్నాను.

విశాఖ నౌకా కార్మికుల సమ్మె సన్నాహాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 14

ఇటీవల విశాఖ నౌకా నిర్మాణ కేంద్రంనుండి జరిగిన 813 మంది కార్మికుల బర్తరఫుకుఅసమ్మతిగా 7-4-53వ సమ్మె బ్యాలట్ జరిగింది. దీనిలో 8202 మంది సమ్మెకు అనుకూలంగాను 1 రు మాత్రమే వ్యతిరేకంగాను ఓటు చేశారు. వెంటనే లేబరు యూనియన్ సమ్మె నోటీసును జారీ చేసింది.

813 గురు కార్మికులు మార్చి నెల జీతాలు తీసుకోవేవరకు మిగిలిన కార్మికులందరు జీతాలు తీసుకోకూడ దని నిన్న జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. 22-4-53 తేదీ నుండి సమ్మెచేయుటకు కార్మికులు సన్నద్ధ మవుతున్నారు. (వి. వి.)

డాక్టరు జయసూర్యకు చైనా ఆహ్వానం

హైదరాబాదు, ఏప్రిల్ 14

డాక్టరు జయసూర్య ఎం. సి. ని మే 1 వ తేదీన పేకి ప్రదర్శనాలకు మే 2 వ తేదీన ప్రారంభమయ్యే సీడవ అఖిల చైనా కార్మిక మహాసభలో పాల్గొనేందుకు రావలసిందిగా అఖిల చైనా కార్మిక సమాఖ్య ఆహ్వానము పంపింది.

మూడు వారాలు చైనాలో పర్యటించవలసిందిగా కూడా వారు ఆహ్వానను కోరారు. శ్రీ జయసూర్య ఆహ్వానాన్ని అంగీకరించారు. ఏప్రిల్ 22 న పెకింగ్‌కు పోగు విమానంలో బయలు దేరబోతున్నారు.

గార్లదిన్నె గ్రామ భూస్వాముల దౌష్ట్యాలు

అరికట్టాలని ప్రజాందోళన

కర్నూలు, ఏప్రిల్ 13

కర్నూలుజిల్లా గార్లదిన్న గ్రామ పంచాయితీ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఆ ఎన్నికలలో స్థానిక భూస్వాముల మూకా వ్యతిరేకంగా రైతు, యువజన సంఘ కార్యకర్తలు పోటీచేశారు. అప్పటినుండి భూస్వాములు రైతు, యువజన సంఘ కార్యకర్తలను యెక్కడ పడితే అక్కడ యెదుర్కొని, కొట్టి సాధించడానికి పూనుకున్నారు. తమ నాయకులపై భూస్వాముల మూకా సాగిస్తున్న దౌష్ట్యాలను అరికట్టి రక్షణ కలుగ జేయాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు. (వి.వి)

గుంటూరుమున్సిపాలిటీ 20 వ వార్డు బై ఎలక్షన్

కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ

గుంటూరు, ఏప్రిల్ 13

గుంటూరు మున్సిపాలిటీ 20 వ వార్డుకు ఏప్రిల్ 20 వ తేదీన బై ఎలక్షన్ జరుగుతుంది. కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీ యం. వెంకటేశ్వర్లు పోటీ చేస్తున్నారు. సిటిజన్స్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ నాసర్ అహమ్మద్ కూడా ఆ స్థానానికి పోటీచేస్తున్నారు.

ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించని బడ్జెట్

ప్రజాబడ్జెట్ కానేరదని నెల్లూరు బహిరంగ సభలో విమర్శ

నెల్లూరు, ఏప్రిల్ 14

"యుద్ధానికి పూర్వం మద్రాసు ప్రభుత్వఆదాయం 15 కోట్లుండేది.ఇప్పటి ఆదాయం సుమారు 65 కోట్లు. అంటే ఆదాయం నాల్గురెట్లు పెరిగిందన్నమాట. కాని ప్రజలు యథానికి పూర్వంకంటె నాల్గురెట్లు అదనంగా సౌకర్యాలు పొందుతున్నారా? ప్రజల కష్ట సుఖాలను ప్రతిబింబించని బడ్జెట్ ప్రజా బడ్జెటు అవుతుందా" అని వేడిబట జరిగిన బహిరంగ సభలో శాసనసభ్యులు శ్రీ పుండవల్లి క్రిష్ణారావు గారు మద్రాసుబడ్జెట్టుపై విమర్శించారు.

సభకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ... రామకోటయ్యగారు అధ్యక్షత వహించారు.

కృష్ణారావుగారు మాట్లాడుతూ, యుద్ధానికి పూర్వకంటె ప్రజల ఆదాయం నాలుగురెట్లు పెరిగిందన్నమాట ఆదాయానికి తగ్గట్టుగా ప్రజల అవసరాలు పెరిగాయి. ఆదాయం పెరిగిన దామాషాలో ప్రజలకు సౌకర్యాలు పెరగలేదని, ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించని బడ్జెట్ ప్రజాబడ్జెటు అవుతుందా అని ప్రశ్నించారు. ఎక్కువగా పన్నులు బాదబోయే బడ్జెట్లను రద్దుచేయడంతోపాటు ప్రజల కష్టసుఖాలను ప్రతిబింబించే బడ్జెట్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

ప్రతిపక్షం చేసిన ప్రజా పోరాటం

అసెంబ్లీలో ప్రతిపక్షం చేసిన పోరాటం జయప్రదమవ్వడానికి అనేక విషయాలు దోహదమయ్యాయని శ్రీ కృష్ణారావుగారు చెప్పుకొన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజాబడ్జెట్లను రద్దుచేయించడానికి ప్రతిపక్షం నిర్ణయించిన ప్రతిపాదనలపై ఓటింగ్ జరిగినప్పుడు ప్రభుత్వపక్షం ఓటింగ్‌కు రాకుండా తప్పించుకోవడానికి ప్రయత్నించిందని, ప్రతిపక్షం ఓటింగ్‌కు పట్టుపట్టడంతో ప్రభుత్వపక్షం ఓటింగ్‌కు రాక తప్పలేదని, ఓటింగ్‌లో ప్రభుత్వపక్షం ఓడిపోయిందని, ఆ ఓటమి ప్రభుత్వానికి అవమానకరమని, ఆ అవమానాన్ని తప్పించుకోవడానికి ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను రద్దుచేసిందని, ఇది ప్రతిపక్షం సాధించిన విజయమని, ఈ విజయం ప్రతిపక్షం ఒక్కటే సాధించలేదని, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాపక్షపత్రికలు ఈ విజయానికి ఎంతో కృషిచేసిందన్నారు.

ఆంధ్రరాష్ట్రం వీర్పడిన తరువాత ఆంధ్ర అసెంబ్లీ యింతకంటె మిన్నగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేటట్లు ప్రతిపక్షం కృషి చేస్తుందని అన్నారు.

పి. రామకోటయ్యగారు ఉపన్యసించినపిదప సభ జయప్రదంగా ముగిసింది.

ఆంధ్ర అసెంబ్లీలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం

రాజకీయపార్టీలకు అతీతంగా ఎన్నిక

కడప, ఏప్రిల్ 13

ఉమ్మడిగుండి ముద్రాసు అసెంబ్లీకి ఎన్నికైన ఉపాధ్యాయ ప్రతినిధుల నిర్ణయని, అనతికాలంలో ఏర్పడబోవు ఆంధ్ర అసెంబ్లీలో సభ్యులుగా పరిగణించాలని ఆంధ్ర, కేంద్ర ప్రభుత్వాలను ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికలు జరిపిన కడపజిల్లా ఈ పాధ్యాయ కొన్సిల్ మహాసభ తీర్మానించింది.

సంబంధిత విచారణ లేకుండా నష్టపోయిన ఉపాధ్యాయులకు జిల్లా కార్యవర్గం శ్రీ బి. వీరయ్యగారి పట్ల ప్రత్యేకమైన పంటజే పుపయుక్తమని సూచించింది.

సభలో ఎంపికైన ఉపాధ్యాయులకు శ్రీ యస్. సుబ్బారాయుడుగారు అధ్యక్షులుగా శ్రీ బి. వీరయ్యగారు కార్యదర్శిగా, శ్రీ కె. భద్రన్న, శ్రీ ఎం. వెంకటసుబ్బయ్యగార్లు సహాయ కార్యదర్శులుగా కలిసి 16 మందితో కార్యవర్గం ఎన్నుకోబడింది.

ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ కార్యదర్శి నివేదిక

(2 వ పేజీ తరువాయి)

లాలూకాలలోనూ కొద్ది ప్రాంతాలలో 0-4-0, 0-6-0 పంటలు పండినా, అవి ఏ మూలకు సరిపోవు. రైతాంగం యొక్క ఆర్థికపరిస్థితులు పూర్తిగాచితికి పోవటంతో ధాన్యం కొనాలంటే అమ్మడానికి కూడా ఏమీ లేకుండా పోయింది. వేలమంది ప్రజలు యితర ప్రాంతాలకు వలసపోతున్నారు.

కాని ప్రభుత్వం పరిస్థితి చక్కబడిందనే వాతావరణాన్ని సృష్టించ ప్రయత్నించుతోంది. తన బాధ్యతను తిప్పించుకోజూస్తున్నది. లోగడ ప్రారంభించిన గంజి కేంద్రాలను, రోడ్డు, చెరువు పనులను నిలిపివేసింది. శిస్తు రెమిషను కూడా కొన్ని ప్రాంతాలకు ఇవ్వకుండా నిర్భంధంగా జప్తులు చేస్తోంది.

ప్రభుత్వం గండికేంద్రాలు, మైనర్, మేజర్ ఇరిగేషన్ కార్యక్రమాల పెద్ద యెత్తున ప్రారంభించేటట్లు ఆందోళన చేయాలి. కాంగ్రెసు ప్రభుత్వము కూడా క్షామ నివారణ కార్యక్రమంలో సామ్రాజ్యవాదుల పంథానే అనుకరిస్తూ, నీటి వనరుల అభివృద్ధిని పూనుకోవటంలేదు. గంజి సెంట్లుపోసి తన బాధ్యత తీరినట్లుగా కూర్చుంటోంది. మధ్యవర్తిని నిషేధాన్ని ఎత్తివేసి ఆడబ్బులో కె. సి. కెనాల్ అభివృద్ధి గండికోట, తుంగభద్ర ఎగువ కాల్వల నిర్మాణానికి పూనుకోవాలి. వీటితోపాటు వందల సంఖ్యలోనున్న సైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించి రైతు, యువజన సంఘ కార్యకర్తలు పోటీచేశారు. అప్పటినుండి భూస్వాములు రైతు, యువజన సంఘ కార్యకర్తలను యెక్కడ పడితే అక్కడ యెదుర్కొని, కొట్టి సాధించడానికి పూనుకున్నారు. తమ నాయకులపై భూస్వాముల మూకా సాగిస్తున్న దౌష్ట్యాలను అరికట్టి రక్షణ కలుగ జేయాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు. (వి.వి)

గుంటూరుమున్సిపాలిటీ 20 వ వార్డు బై ఎలక్షన్

కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ

గుంటూరు, ఏప్రిల్ 13

గుంటూరు మున్సిపాలిటీ 20 వ వార్డుకు ఏప్రిల్ 20 వ తేదీన బై ఎలక్షన్ జరుగుతుంది. కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీ యం. వెంకటేశ్వర్లు పోటీ చేస్తున్నారు. సిటిజన్స్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ నాసర్ అహమ్మద్ కూడా ఆ స్థానానికి పోటీచేస్తున్నారు.

భూసంస్కరణలు: కాంగ్రెసు ప్రభుత్వ వైఖరి

జమీందారీ, విధానాలూ, భూస్వామ్యవిధానమూ రద్దయి దున్ని పండించే రైతుకు భూమిపై హక్కు వీర్పడనిదే, దేశఆర్థిక విధానంపై బ్రిటిష్ సామ్రాజ్యవాదులపట్టుఅంతంకానిదే మనవ్యవసాయాభివృద్ధిచెందదు. దేశంలోని కరువుకాటకాలు పోవు; రైతుకూలీలు సుఖపడరు; దేశాభివృద్ధి జరగదు. ఇందువల్లనే దేశాభివృద్ధికి ప్రధాన సమస్య భూసమస్య అని రైతుసంఘం ఏనాటినుంచో ఉద్ఘోషిస్తోంది.

వెనుకటి పుణ్యంతో, పాతనినాదాలతో, ప్రజలను మోసగించడం సాధ్యంకాదని తెలుసుకొని భూసంస్కరణలు తెస్తామంటున్నారు కాంగ్రెసువారు. ప్రభుత్వానికీ, దున్ని పండించేవారికీ మధ్యనున్న దళారుల నందరినీ రద్దుచేస్తామని, జమీందార్ల రద్దు ఇంచుమించు పూర్తి అనీ, తరువాత మిగతా సంస్కరణలన్నీ తెస్తామనీ, రాష్ట్రపతి, కేంద్ర కాంగ్రెసునాయకులు, ప్రభుత్వాలు చెప్పటం జరుగుతోంది. కవులుదొరలకు రక్షణ కల్పిస్తామనీ, ఒక కరిష్ట ప్రమాణానికి మించివున్న భూమి నంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందనీ ఏమేమో చెపుతున్నారు. దేశానికి తామొక పంచవర్ష ప్రణాళిక అమలు జరుపుతున్నామని, దానితో అన్ని సమస్యలు పరిష్కారమవుతాయనే ప్రచారంతో ప్రజలను ముంచెత్తుతున్నారు.

ఆచరణే నిజాయితీకి గీటురాయి' కాంగ్రెసువారి ఆచరణ వాగ్దానాలకు వ్యతిరేకంగాపుంది. మద్రాసురాష్ట్రంలోతీ యవలసిన సంస్కరణలను గురించి ప్రత్యేకోద్యోగుల నియమించామనీ, రిపోర్టులను పరిశీలించి తగు చట్టాలు తెస్తామని మద్రాసు ప్రభుత్వం ఎంతో కాలంగా చెబుతోంది. క్రియారూపమాత్రం ఏమీ జరగటంలేదు. జమీందారీలను రద్దుచేశామన్నారు. కాని ఎక్కడా ఒక్క సెంటుభూమికూడా రైతు, కూలీలకు పంచబడలేదు. ఈనాందారీ విధానం రద్దుకాలేదు. రైతులుమాత్రం భూములు మండి తొలగించబడుతున్నారు.

భూస్వాసులు అదనపు భూములు, బంజర్లు, చేవ్రజారు తూలీలకు పంచాలని ప్రభుత్వం జీవోయిచ్చింది "పంచే దానికి భూములుంటేగా" అని ఎవరూ అనుకోవడం జరుగుతోంది. కాని యివాళ మేమంటే మద్రాసు ప్రభుత్వం లక్షల ఎకరాలుగా ఉన్న బంజర్లను ఇంకా పేదల కివ్వనులనుకోలేదు. లేకపోతే వీరా భిన్న ట్టకక్షిల్లుపడి యుద్ధ కాలంనుండీ పాడుపడి వున్నభూమిని ఎవరికీ పంచకుండా వుంచుతారా?

ఈ రద్దుచట్టం మూలంగా రైతులకు, వ్యవసాయకూలీలకు జమీందార్ల సొంత కమతం భూములు రాలేదు సరికదా, అనాదిగా రైతులుసాగుచేస్తున్నభూములను కూడా పట్టా లివ్వకుండా 'బి' ఫారాలు ప్రాస్తున్నారు. రైతాంగం అదివరకు అనేక పోరాటాలద్వారా సాధించుకున్న హక్కులు, సాంప్రదాయసిద్ధంగా అనుభవిస్తున్న హక్కులు పోయాయి. ఎస్టేట్లు రద్దుచట్టం మన సంఘం నిషేధించబడ్డకాలంలో అమలు పర్చబడింది. వ్యవహారమంతా ఎస్టేటు మేనేజర్లూ, స్పెషలుఆఫీసర్లూ, ట్రిబ్యునల్సు చేతులలోకి పోయింది. ఏ ఎస్టేటు ఎప్పుడు స్వాధీన పుచ్చుకోబడింది, స్వంత కమతాలు లేదా యితర భూములను గురించి ఎప్పుడు ఎవరికి పిటీషన్ పెట్టాలో కూడా రైతులకు, రైతు సంఘ కార్యకర్తలకు కూడా తెలియకుండావుంది. అధికారుల ఈ అవకాశం మూచుకొని జమీందార్లవద్ద లంచాలు మేసి స్వంత కమతాలు, సామదాయక భూముల విషయంలో జమీందార్లా పక్షం చేస్తున్నారు. జమీందార్లు తమ బంధువుల పేర బినామా పట్టాలిచ్చినవి రద్దుకావటంలేదు. 1952లో హైకోర్టు స్వంత కమతాల విషయంలో యిచ్చిన తీర్పు రైతాంగం హక్కులపై గొడ్డలి పెట్టుగా వుంది. దని ప్రకారం జమీందార్లు తమ స్వంత కమతమని చెప్పి బుకాయిస్తున్న వేలాది ఎకరాల భూములు వాళ్ళకు చెందుతున్నవి.

అటవీప్రాంతాలు

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్టేట్లలోనీ, అడవులలో రైతులకు అనాగి సిగ్గంగావున్న హక్కులు కూరించబడ్డాయి. వెంకటగిరి ఎస్టేటులో కించపుల్లరి తిరిగి వసూలు చేస్తున్నారు.

ఇకనిటి వనరుల విషయం చెప్పనవసరంలేదు. ప్రభుత్వం నిటి విషయంలో నీమరాహం శ్రద్ధచూపించడంలేదు. కొన్ని గ్రామాలలో జమీందార్లు కట్టినబట్ట కొంతభాగం కాల్వల మరమ్మతులకు యిచ్చేవాళ్లం. ప్రభుత్వం అవికూడా నిలిచివేసింది.

మీటన్నింటిపట్ల జమీందారీ రద్దు చట్టంవల్ల తమకు కచ్చిన మేలు లేకపోగా కొన్ని అవసరపు కష్టాలు వచ్చాయని రైతాంగం అభిప్రాయపడుతోంది. ఈ సమస్యపై మనం తగినంతగా కేంద్రీకరించి పనిచేయలేక పోయాము. పశ్చిమగోదావరిజిల్లాలో 23-6-52 వ చింతలభూడి, వీరాయిపాలూకాల జమీందారీ క్లైంటులు మూడు పంటలు పండే భూములుంటేగా" అని బుకాయించడం జరుగుతోంది. కాని యివాళ మేమంటే మద్రాసు ప్రభుత్వం లక్షల ఎకరాలుగా ఉన్న బంజర్లను కూడా పేదల కివ్వనులనుకోలేదు. లేకపోతే వీరా భిన్న ట్టకక్షిల్లుపడి యుద్ధ కాలంనుండీ పాడుపడి వున్నభూమిని ఎవరికీ పంచకుండా వుంచుతారా?

ఇంకా ఎస్టేట్లలోనీ, అడవులలో రైతులకు అనాగి సిగ్గంగావున్న హక్కులు కూరించబడ్డాయి. వెంకటగిరి ఎస్టేటులో కించపుల్లరి తిరిగి వసూలు చేస్తున్నారు.

ఇక నీటి వనరుల విషయం చెప్పనవసరంలేదు. ప్రభుత్వం నీ

తిరోగమిస్తున్న ఫ్రెంచి సేనలపై పీట్‌మిన్ దళాల దాడి

ఇండోచైనా విముక్తియుద్ధ పురోగమనం

హనోయ్, ఏప్రిల్ 14

సామ్‌నువా నగరంనుండి తిరోగమిస్తున్న ఫ్రెంచిసేనలపై పీట్‌మిన్ దళాలు దాడులు చేస్తున్నవి.

ఈ విషయాన్ని ప్రకటిస్తూనే ఒక ఫ్రెంచి సేనాని ఇలా అన్నాడు. "అడవులలో గుట్టలచాటున దాగివున్న పీట్‌మిన్ సైన్యాలు పురోగమిస్తున్న మా సేనలపై దాడులు చేస్తున్నవి. అయినా ఇవి అంత ప్రమాదకరమైనవి కావు. తిరోగమనం సంతృప్తికరంగా సాగున్నది. మా సేనలు పీతభూమి చేయగలవరకు అవసరమైన సహాయాలు ఉన్నవి. ఒకవేళ వారికి ఆహార పదార్థాలు తక్కువైతే, పారచూట్లద్వారా అందజేస్తాము" అనిఅన్నాడు.

పీట్‌మిన్ ప్రజా సేనల పురోగమిస్తున్నపైన ఫ్రెంచి విమానాలు నేడు దాడి చేసినవని ఫ్రెంచి అధికారులు ప్రకటించారు. అయితే ఇంచువల్ల తగినంత ఫలితం కలగలేదని వారే అంగీకరించారు.

"పీట్‌మిన్ సేనలు, ఎత్తైన కొండ లోయలకూడా దట్టమైన అడవులలోకూడా పురోగమిస్తున్నారు.

ఈక్వీ కారణ్యంలోని వృక్షాలచాటున కొన్ని వేలమంది సైనికులు నడుస్తున్న ప్పటికీ మా విమానాలు వారి సంచారాన్ని కనిపెట్టలేకపోతున్నవి. గనుక బాంబుల వర్షం కురిపించినప్పటికి ఎక్కువభాగం నిష్ఫలమౌతున్నది"అని ఫ్రెంచి అధికారులు అంగీకరిస్తున్నారు.

ఇదిఇలా ఉండగా, ఆసాంరాష్ట్రి రాజధాని హనోయ్, నగరానికి 60 మైళ్ళు ఆగ్నేయ దిక్కుగా ఉన్న, ట్రివిన్ అను నగరాన్ని పీట్‌మిన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. అక్కడ ఉన్న ఫ్రెంచి సేనలు పలాయనం చిత్తగించారు.

వ:ాడు నెలలలో 6700 ఫ్రెంచి సేనల నష్టం

ఇండోచైనాలో యుద్ధగతి

హాంగ్‌కాంగ్, ఏప్రిలు 14

ఫిబ్రవరి 28 తో ముగిసిన మూడు నెలలలో, పీట్‌మిన్ సేనలు, 6700 ఫ్రెంచి సైనికులను తుడిచిపెట్టారని నవసైనా వార్తా సంస్థ వెల్లడించింది.

"ఈ చనిపోయిన వారిలో మొరాకో సైనికులు, తిరైలు 1842 ఫ్రెంచి సైనికులు, కీలుబొమ్మ బావోదై సైనికులు మిగతావారు ఇదే కాలంలో శత్రువువద్దనుండి మెషీను గనులు, తుపాకులు తదితర సామగ్రి, మొత్తం 1785 ఆయుధాలను ప్రజా సైన్యం స్వాధీనం చేసుకున్నది." అని నవసైనా వార్తాసంస్థ వెల్లడించింది.

మధ్యప్రాచ్య సైనిక కూటమిలో ఇరాక్ చేరదని, ఇరాక్ ఉప ప్రధాని ఆలీ జవాద్ ప్రకటించాడు.

సింహళ కార్మికుల సమ్మె

ప్రభుత్వ చర్యను ఖండిస్తూ ప్రపంచ కార్మిక సమాఖ్య తేజిల్

కొలంబో, ఏప్రిల్ 14

పదిలేలకుపైగా తేయాకు కార్మికులు ఏప్రిల్ 6 నుండి ఫాగిస్తున్న సమ్మె యథాప్రకారం సాగుతున్నది. కార్మిక యూనియన్‌లో చేరినందుకుగాను, ఒక యూనియన్ యజమాని 70 మంది కార్మికులను పనిలోనుండితొలగించాడు అందుకు నిరసనగా 11 తోటలలోని 10 వేలమందికిపైగా కార్మికులు, ఏప్రిల్ 6 నుండి సమ్మె ప్రారంభించారు.

ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ప్రపంచ కార్మిక సమాఖ్య కార్యదర్శి లూయీ సైలాంట్, ప్రధాని సేనానాయకేకు ఒక కేబుల్ పంపించాడు.

"కార్మికులకు తమ సంఘంలో చేరే హక్కు- జన్మహక్కు. ఈ హక్కును కాపాడుకు నేందుకు సింహళ కార్మికులు పోరాడుతున్నారు. ప్రభుత్వం కార్మికుల హక్కును గుర్తించాలి. 8 కోట్ల సభ్యత్వంగల ప్రపంచ కార్మిక సంస్థ తరపున నేను మీచర్యను నిరసిస్తున్నాను" అని అన్నాడు. సింహళ కార్మిక కాంగ్రెసు ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తున్నది. ఈ సంస్థలో 1 లక్ష 48 వేల సభ్యత్వం ఉంది. ప్రభుత్వ చర్యను ఖండిస్తూ వారిలా ప్రకటించారు.

"ఈ సమ్మె న్యాయసమ్మతమైనది 7 రోజుల నోటీసు మేము ఇచ్చాము. అంతకుపూర్వం 8 నెలల నుండి ఈ అంశంపై ఉభయుల మధ్య సంప్రతింపులు జరుగుతూ వచ్చాయి. కనుక 10 వేల మంది కార్మికులను పనులలో నుండి తొలగిస్తూ యజమానులు జారీ చేసిన నోటీసులు చెల్లవు" అని వారు ప్రకటించారు.

కౌన్సిల్‌లో శ్రీ శ్రీ ప్రమాణ స్వీకారం

మద్రాసు, ఏప్రిల్ 14

శ్రీరంగం శ్రీనివాసరావు; వి. జి. రావు, వి. చక్రపాణి చెట్టియార్, వి. కె. జాన్, యం. భక్తవత్సలం, మంజు భాషిణి, అల్లాపిచ్చై, రజాఖాన్, అన్నామలై పిళ్ళైగార్లు మద్రాసు కౌన్సిల్ ఛైర్మన్ ఎదుట నేటి ఉదయం కౌన్సిల్ సభ్యత్వ ప్రమాణం స్వీకరించారు.

(వి. వి.)

'గ్రామాలు పడిపోవటానికి తక్షణ చర్య తీసుకోవాలి'

ప్రభుత్వానికి మద్రాసు కార్పొరేషన్ విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 14

మద్రాసు నగరంలో తిరిగి ట్రామ్ సర్వీసు పునరుద్ధరణకు తక్షణచర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ నేడు మద్రాసు కార్పొరేషన్ తీర్మానించింది.

హఠాత్తుగా ట్రాములు ఆపివేత వలన అశేష ప్రజాసామాన్యానికి కలిగిన ఇబ్బందిపట్ల తీవ్ర ఆందోళనను కార్పొరేషన్ వెలిబుచ్చింది. అనేకమంది కార్మికులను నిరుద్యోగులను చేసిన ట్రామ్ కంపెనీవారి చర్యను తీవ్రంగా నిరసిస్తూ, కార్మికులపట్ల సానుభూతి వెల్లడించింది.

తీర్మానంపై జరిగిన చర్చలో మేయర్ చెంగల్వరాయన్ మాట్లాడుతూ, ట్రామ్‌వే చట్టం క్రింద కంపెనీ ప్రభుత్వానికి ముందుగా సంతృప్తికరమైన నోటీసు ఇవ్వాలన్నారు. అదీగాక, డబ్బులేదన్నే సాకుతో కంపెనీ తన కార్యకలాపాలను ఆపివేయడానికివీలులేదన్నారు. ట్రామ్‌వే కంపెనీ చట్టబద్ధత్వాన్ని కోరుతూ నేడు మద్రాసు కార్పొరేషన్ తీర్మానించింది.

ట్రామ్‌వే కంపెనీ ట్రాములు నిలిపివేయడం పారిశ్రామిక తగాదాల చట్టానికి విరుద్ధమని ట్రామ్‌వే ఎంప్లాయీస్ యూనియన్ పారిశ్రామిక ట్రిబ్యునల్ ఎదుట పిటీషన్ దాఖలుచేసింది.

ట్రిబ్యునల్ ఎదుట ఒక తగాదావున్నపుడు, కార్మికుల ఉద్యోగ పరిస్థితులను యజమానులు మార్చరాదని చట్టంలో వున్న నిబంధనను కంపెనీ చర్య ఉల్లంఘించిందని ఆ పిటిషన్‌లో పేర్కొనబడింది. ప్రస్తుతం బోనస్, ఉద్యోగ విరమణభృతి వగైరాలపై కార్మికులకు, ట్రామ్ కంపెనీకి మధ్య తగాదా ట్రిబ్యునల్ విచారణలో వుంది.

ట్రాములు నడపటానికి ప్రభుత్వ విముఖత్వం

ట్రామ్‌వే వర్కర్సు ఆర్గనైజేషన్, ట్రామ్‌వే ఎంప్లాయీస్ యూనియన్ నాయకుల్తోనే మోహనకుమార మంగళం, ఆర్. వెంకట్రామన్‌గార్లు నేటి మధ్యాహ్నం ముఖ్య మంత్రిని కలుసుకొని సమస్యను వివరించి ట్రాములు నిలిపివేసినందును ట్రాము ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేశారు.

పారిశ్రామిక చట్టం ప్రకారం యజమానులు కంపెనీని మూసివేయదలచి నప్పుడు కార్మికులకు 14రోజులముందుగా నోటీసు యివ్వాలి. కొంతమంది ట్రామ్ కార్మికులు ఫించను పుచ్చుకోవాలా, సర్వీసులో వుండవచ్చా అనే వివాదం పారిశ్రామిక కోర్టుముందు విచారణలో వుండగా కంపెనీని మూసివేయడానికి యజమానులకు హక్కులేదు. ఇది పారిశ్రామిక వివాదాలచట్టంలో 33 (ఎ) నిబంధనలను ఉల్లంఘించడ మౌతుంది. ఈ రెండు నిబంధనలను ఉల్లంఘించిన బ్రిటిషు మేనేజిమెంటును ప్రానిక్యూటు చేయాలని కార్మికసంఘాలకు కోరగా ముఖ్యమంత్రి ఆకోర్కెకు తిరస్కరించారు. ఐతే, ట్రాము కార్మికులవివాదం పారిశ్రామిక కోర్టుముందు విచారణలో వుండగాకంపెనీని మూసివేసే కార్మికులను నిరుద్యోగుల్ని చేసినందుకుగాను యీ వివాదాన్ని పారిశ్రామిక కోర్టుముందు పెట్టే విషయమై ప్రభుత్వం ఆలోచించ గలదని ముఖ్యమంత్రి జవాబిచ్చారట.

ట్రాములను ప్రభుత్వమే నష్ట పరిహారం లేకుండా తీసుకుని నడపాలని కోరగా ప్రభుత్వం ట్రాములను నడిపే ప్రసక్తేలేదని ముఖ్యమంత్రి చెప్పారట.

బంగారు ధరలు

మద్రాసు, ఏప్రిల్ 15

(మధ్యాహ్నం 1.0 గం.)

బంగారం ధరలు

మేలిమి : పాట్లూ	రు. 87-12-0
మూసా	87- 0-0
నగరము	58- 4-0
వెండి : 100 తులములు	160- 8-0
1 తులము	1-10-0

ధాన్యం ధరలు

24 సెంబరు	రు. 30- 0-0
వంకసన్నాలు	28- 8-0
12 సెంబరు	27- 8-0
ఆక్కుళ్ళు	27- 0-0
కుసుమ	27- 0-0
కొబ్బామణి	27- 0-0

బియ్యం ధరలు

24 సెంబరు	రు. 66- 0-0
వంకసన్నాలు	62- 0-0
12 సెంబరు	61- 0-0
ఆక్కుళ్ళు	60- 0-0
కుసుమ	60- 0-0
కొబ్బామణి	60- 0-0

అపరాల ధరలు

మినుములు	240 పౌ॥	రు. 62- 0-0
కందులు	240 పౌ॥	43- 8-0
నల్లపెసలు మాగాణి	,,	53- 0-0
పచ్చపెసలు	,, 280 పౌ॥	52- 0-0
పచ్చపెసలు మెట్టవి	280 పౌ॥	62- 0-0
శెనగలు		57- 0-0
ధనియాలు 90 పౌ॥		33- 0-0
ఉలవలు		42- 0-0
ఆముదాలు		42- 0-0
పంచదార	266 పౌ॥ బస్తా	85- 0-0
బెల్లం మణుగు		6- 0-0

16—4—53

శ్రీమధుకాళీమందిరం
గుమాస్తా
భాగయ్య, జయమ్మ, పండరీబాయి
రెండు ఆటలు

శ్రీసరస్వతి
అమ్మలక్కలు
యస్. టి. రామారావు, పద్మిని
మూడు ఆటలు

శ్రీలీలామహల్
MACAO & COBRA WOMAN
పదహారణాల చిత్రం
మూడు ఆటలు

శ్రీమారుతిసినిమా
కన్నతల్లి
జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు వగైరా
రెండు ఆటలు

రు 50 లు బహుమతి
14-4-53 తేదీన నాతాలూకు 15 రోజులలో యీనగల తొలి చూలు ఆవుపెయ్య, తెల్లని వన్నె, 4 ఆంకోమ్ములు గల దానిని ఎవరో తోలుకొనిపోయారు. జాడ తెల్పినవారికి పై బహుమతి యివ్వబడును.
మారాటు బసవ పున్నయ్య
అన్నవరం (పోస్టు) తెనాలి తాలూకా

షా అధికారాలకు వ్యతిరేకంగా టెహరాన్‌లో ప్రజల ప్రదర్శనలు

పోలీసుల కాల్పుల ఫలితంగా ఒకరి మరణం, పలువురికి గాయాలు

టెహరాన్, ఏప్రిల్ 14

ప్రధాన్యరాజు షా అధికారాలను పరిమితం చేయవలెనని టుడే పార్టీ ఆధ్వర్యాన నేడు టెహరాన్ నగరమంతటా ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు ప్రదర్శకులపై కాల్పులు కాల్చిన ఫలితంగా ఒకరు మరణించారు. 26 గురు గాయపడ్డారు. 60 మందికిపైగా పోలీసులచే అరెస్టు చేయబడ్డారు.

శాసనసభ భవనం ఎదుట ప్రదర్శనలు జరుపవలసిందిగా టూడేపార్టీ ప్రజలకు పిలుపు ఇచ్చింది.

కాని ప్రదర్శకులు శాసనసభ ప్రాంతాన్ని చేరుకోకముందే సైనికులు పోలీసులు, ప్రదర్శకులపై తుపాకులు కాల్చి ప్రజలను చెదరకొట్టారు. 1 వ్యక్తి మరణించాడు, 26 గురు గాయపడ్డారు. 60 మందికి పైగా అరెస్టయినారు.

ముసాదిక్ ఆనుకూల పత్రిక ఒకటి ప్రదర్శకులను బలపరుస్తూ సంపాదకీయం రాసింది. కోరం లేనందువల్ల శాసనసభ వాయిదాపడ్డది.

షా అధికారాలను పరిమితం చేసే బిల్లును ప్రధాని ముసాదిక్ తయారు చేసాడు. కాని షా అనుకూలుర వత్తిడి ఫలితంగా ఇంతవరకూ ఆ బిల్లు శాసన సభలో ప్రవేశపెట్టటం జరగలేదు. ఆ బిల్లును వెంటనే ప్రవేశపెట్టవలెనని టూడే పార్టీ, నేషనల్ ఫ్రంటు తదితరులు ఆందోళన చేస్తున్నారు.

ఇంతవరకూ తటస్థులుగా ఉన్న కొందరు శాసనసభ్యులు కూడా బిల్లుకు అనుకూలత ప్రదర్శిస్తున్నారు.

కషానీ బెదిరింపు

ప్రతికూల పక్ష సభ్యుల ప్రాణాలకు ఏదైనా హాని కలిగినట్లయితే అందుకు ప్రధాని ముసాదిక్ స్వయంగా బాధ్యత వహించవలసి ఉంటుందని శాసనసభ స్పీకరు కషానీ ఒక ప్రకటన చేసాడు.

ముసాదిక్ మరొక ప్రకటనచేస్తూ ప్రతిపక్ష సభ్యులు గంటలకొలది ప్రసంగాలుచేస్తూ సభాకార్యక్రమానికి అంతరాయం కలిగిస్తున్నారని ఆ పద్ధతి మానివేసేవరకు తాను శాసనసభకు హాజరుకానని తెలియజేసాడు.

పహ్లావీ సురయా బంధువులైన, ఇద్దరిని ప్రభుత్వం అరెస్టుచేసింది. వీరిద్దరు భక్తియార్ తెగవారిని తిరుగుబాటుకు ప్రోత్సహించారు.

పహ్లావీ సైనికాధికారులు కొందరు, పాకు అనుకూలంగా, ఒక సైనికకుతంత్రాన్ని రెచ్చగొడుతున్నారని వార్తలు చేరుతున్నవి. అయితే ఈ వార్తలను ప్రభుత్వ వర్గాలు నిరాకరిస్తున్నవి.

అమెరికాలో కృత్రిమ రబ్బరు పరిశ్రమ

వ్యక్తిగత పెట్టుబడిదారులకు అమ్మివేయటానికి ప్రభుత్వ నిర్ణయం

ఆగస్టా (అమెరికా) ఏప్రిల్ 14

అమెరికా ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్న కృత్రిమ రబ్బరు నిర్మాణ ఫ్యాక్టరీలను సైదేలు పెట్టుబడి దారులకు అమ్మివేయటానికి నేడు నిశ్చయించింది.

540 మిలియను డాలర్ల ఖరీదుగల ఈ ఫ్యాక్టరీలను సైదేలు పెట్టుబడిదారులకు అమ్మివేస్తూ ఐసెన్ హోవర్ (1 వ పేజీ తరువాయి)

Xత వారంలో కన్నడ ప్రతినిధులు కొందరు సెహ్రూను కలుసుకుని ఆంధ్ర రాష్ట్రానికి చేర్చిన బళ్ళారి జిల్లా 3 తాలూకాలలో కన్నడ గ్రామాల విషయాన్ని ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ముందే పరిశీలించాలని కోరగా, సెహ్రూ నిరాకరించినట్లు తెలుస్తున్నది.

హైద్రాబాద్ శాసన సభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 14

బళ్ళారి నగరంలో, తాలూకాలో ఆంధ్రులు అత్యధిక సంఖ్యలో వున్నారని, అందుచేత వాటిని పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని కోరుతూ 38 గురు హైద్రాబాద్ శాసనసభ్యులు నేడు ప్రధాని నెహ్రూకు మెమొరాండం పంపారు. సంతకాలు చేసిన వారిలో కాంగ్రెసువారు, సోషలిస్టులు వున్నారు.

బళ్ళారి తాలూకాను ఆంధ్ర రాష్ట్రములో చేర్చాలనే వాదనకు హైద్రాబాద్ శాసనసభ్యులమద్దతు సంపాదించడానికి బళ్ళారి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ ఎం. దొడ్డబసప్ప మరి కొందరు బళ్ళారి మున్సిపల్ కౌన్సిలర్లు ఇక్కడకు వచ్చారు. వారు హైద్రాబాద్ శాసన సభ్యుల మెమొరాండాన్ని ఢిల్లీకి తీసుకువెళుతున్నారు.

వీరు ఈ సందర్భంలో హైద్రాబాద్ అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. డి. దేశపాండేను కలుసుకోగా, బళ్ళారి నగరాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసిందిగా కోరుతూ, తమపార్టీ సెహ్రూకు వేరే మెమొరాండం పంపుతుందని శ్రీ దేశపాండే తెలియజేశారు.

స్వీడెక్‌లోని నిషిద్ధ ప్రాంతం మీదుగా ఎగిరిన ఒక బ్రిటిషు విమానం తగిన సంజాయిషీ చెప్పుకోవలెనని స్వీడెన్ ప్రభుత్వం కోరింది.

♦ ♦ ♦

మలయాలో ఇప్పటికే విప్లవకారుల ఉధృతం చాలా తీవ్రంగా ఉన్నదని మలయా వాణిజ్యమండలి అధ్యక్షుడు ప్రకటించాడు.

సేను ఉత్తరపు చేసాడు. ఆ సందర్భములో కాంగ్రెసుకు ఒక లేఖ వ్రాస్తూ ఐసెన్ హోవర్ ఇలా అన్నాడు. "రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఈ పరిశ్రమను ప్రభుత్వం ప్రారంభించింది. ఆనాడు రగోజాలలో ఆచార్య సమంచితంకాని ఇప్పుడు పరిస్థితులుమారిపోయినవి స్వంతే పెట్టుబడిదారులను ప్రోత్సహించటం జేశానికి అవసరమని వాళ్ళు భావిస్తున్నారు. కనుక ఈ పరిశ్రమను వారికి అమ్మివేయగలదని ప్రభుత్వం నిర్ణయించింది. అని ఐసెన్ హోవర్ అన్నాడు.

నేడే చూడండి!
ప్రకాశ్ వారి
కన్నతల్లి

విజయవాడ	శ్రీ మాయతీ సినిమా
గుంటూరు	లక్ష్మి పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	సరస్వతీపిక్చర్‌ప్యాలెస్
రాజమండ్రి	శ్యామల టాకీస్
విజయనగరం	కృష్ణ సినిమా
కాకినాడ	మినర్వా టాకీస్
ఏలూరు	పాండురంగా టాకీస్
భీమవరం	మాయతీ టాకీస్
గుడివాడ	గౌరీ శంకర్ టాకీస్
బందరు	కృష్ణ కిశోర్
తెనాలి	సత్యనారాయణ టాకీస్
చీరాల	మోహన్ థియేటర్
బళ్ళారి	ముబారక్
కడప	రాయల్ పిక్చర్ ప్యాలెస్
అనంతపూరు	శ్రీ కుంటం టాకీస్

17-4-53 నుండి
పార్వతీపురం శ్రీ వేణుగోపాలటాకీస్
18-4-53 నుండి
నెల్లూరు శ్రీ వినాయక్ సినిమా
త్వరలో: అనకాపల్లి, కర్నూల్

జి.వరలక్ష్మి...నాగేశ్వరరావు....సంబియార్....వసంత....
డైరెక్షన్.... ప్రకాశరావు
నిర్మాత.... ప్రకాశ్
డిస్ట్రిబ్యూషన్:—ఆంధ్ర సీడెడ్: నవయుగ ఫిలిమ్స్, విజయవాడ - గుంతకల్
నైజాం: కర్నాటక ఫిలిమ్స్ లిమిటెడ్, నికింద్రాబాద్
మైసూర్ స్టేట్: ప్రకాష్ పిక్చర్స్, బెంగుళూరు - హుబ్లీ
వివరాలకు:—ప్రకాశ్ ప్రొడక్షన్స్, మద్రాసు - 26

డన్‌లప్

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కొత్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ:— స్వతంత్ర కనకర్‌న్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: ఇకింగ్ హాం పేట, విజయవాడ
సంపాదకవర్గం:— మద్దుకూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు]
కంఠంపాటి సత్యనారాయణ, కొత్రగడ్డ రాజగోపాలరావు